TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 సంచిక : 76 బుధవారం 12-11-2025 ఎడిటర్ : ముఖేష్ వీరంటి పేజీలు: 5 వెల : 5 రూ/.

## క్షతగాత్రులకు ఢిల్లీ సీఎం రేఖాగుప్తా పరామర్శ

**న్యూఢిల్లీ,నవంబర్11:** ఢిల్లీ పేలుళ్ల ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి ముఖ్యమంత్రి రేఖాగుప్తా రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఎర్ర కోట సమీపంలోని జరిగిన పేలుళ్ల ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు క్షతగాత్రులయ్యారు. ఈ ప్రమాదంలో శాశ్వత వైకల్యం పొందిన బాధితులకు ముఖ్యమంత్రి రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి రూ.2 లక్షల సాయం అందిస్తామని చెప్పారు. క్షతగాత్రులకు పూర్తి నాణ్యతాయుతైన వైద్య చికిత్స అందిస్తామని భరోసా ఇచ్చారు. పేలుడులో గాయపడి లోక్‌నాయక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను రేఖాగుప్తా మంగళవారంనాడు పరామర్శించారు. వారికి అన్నివిధాలా అండగా ఉంటామని తెలిపారు. దీనికి ముందు ఢిల్లీ ఘటనపై సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో సీఎం ఆవేదన వ్యక్తం చేసారు. 'ఈ దురదృష్టకర ఘటనతో ఢిల్లీ సిటీ మొత్తం షాక్‌కు గురయింది. ఈ కష్టకాలంలో తమ సొంతవారిని కోల్పోయిన కుటుంబాలు, క్షతగాత్రులకు సంతాపం తెలియజేస్తున్నాను. వారికి అండగా నిలుస్తాం' అని సీఎం ట్వీట్ చేశారు.

## నిజామాబాద్ ఆస్పత్రిలో దారుణం

### చనిపోయిన మహిళ బంగారం మాయం

**నిజామాబాద్,నవంబర్11:** నిజామాబాద్ ప్రగతి ఆసుపత్రిలో దారుణం జరిగింది. మహిళ డెడ్ బాడీపై బంగారం మాయం చేసిన ఘటన కలకలం రేపింది. బంగారం కనిపించకుండా పోవడంతో చనిపోయిన ఆ వృద్ధురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రిలో ఆందోళనకు దిగారు. గంగవ్వ అనే పెద్దావిడ గుండె నొప్పి రావడంతో సోమవారం సాయంత్రం నిజామాబాద్ ప్రగతి ఆసుపత్రిలో ఆమెను చేర్పించారు.మంగళవారం ఉదయం 8 గంటలకు చికిత్స పొందుతూ ఆమె చనిపోయింది. ఆసుపత్రి సిబ్బంది బంగారం అపహరించారని పోలీసులకు బంధువులు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రిలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో ఎవరు ఆ బంగారం దొంగిలించారనే విషయం తెలియలేదు. వృద్ధురాలి ఒంటిపై ఉన్న 18 గ్రాముల బంగారం కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో లొల్లిలొల్లి చేశారు. పోలీసులు ఆసుపత్రికి వచ్చి గంగవ్వ కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి అక్కడ నుంచి పంపించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ బంగారం మాయం చేసిందెవరో తేలేదాకా గంగవ్వ డెడ్ బాడీని అక్కడ నుంచి తీసుకెళ్లేది లేదని ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు తెగేసి చెప్పారు. ఈ ఘటన నిజామాబాద్ టౌన్‌లో హాట్ టాపిక్ అయింది.

## నక్కలగండి పూర్తికాక
# తీవ్ర ఇబ్బందులు

**సాగర్ తలాపున ఉన్నా నీటి గోస తప్పడం లేదు**

**నక్కలగండి నిర్వాసితులతో కవిత సమావేశం**



**నల్గొండ,నవంబర్11:** నాగార్జున సాగర్ ప్రాజెక్టు తల మీద ఉన్నా నల్గొండ జిల్లాలోని కొన్ని మండలాలకు ఇప్పటికీ నీరు అందడంలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలోని నక్కలగండి ప్రాజెక్టు సందర్శించి నిర్వాసితులతో మాట్లాడారు. కేసీఆర్ గత ఉప ఎన్నికల ముందు నెల్లికల్ లిఫ్ట్ పనులు ప్రారంభించినా అప్పటి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డి ఏడాదిలో పూర్తి చేస్తామని లేకుంటే రాజీనామా చేస్తామని వాగ్దానం చేశారని గుర్తుచేశారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నెల్లికల్ లిఫ్ట్ ప్రాజెక్ట్ ను పూర్తి చేయకపోవడం దారుణమని చెప్పారు. పత్తి రైతులు గత ప్రభుత్వంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అమ్ముకున్నారని.. పత్తి రైతుల కోసం సీసీఐ నిబంధనలు సడలించాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో అధికంగా ఉన్న పత్తి రైతుల కష్టాలు జిల్లా మంత్రులకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రతి పక్ష పార్టీ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మునిగిపోయారు తప్ప ప్రజల కష్టాలు పట్టడం లేదని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ హయాంలో రూపకల్పన చేసిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ఆధారంగా నక్కల గండి ప్రాజెక్ట్ కట్టాలని నిర్ణయించారు. 2009లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 545 కోట్లతో ప్రాజెక్ట్ ప్రణాళిక సిద్ధం చేసింది. అప్పటికీ తెలంగాణ ఉద్యమం సాగుతుండటంతో పనులు జరగలేదు. తెలంగాణ వచ్చే వరకు కూడా ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పనులు నత్తనడకన సాగాయి. తెలంగాణ వచ్చాక 8 కిలోమీటర్ల వరకు టన్నెల్ తవ్వే ప్రయత్నం జరిగింది. కానీ సాంకేతిక కారణాలతో ప్రాజెక్ట్ పనులను ఆపాల్సి వచ్చింది.

### 14 వరకు నేరుగా హాజరు కావాల్సిందే

**జగన్‌కు సిబిఐ కోర్టు ఆదేశం**

**హైదరాబాద్,నవంబర్ 11:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వాలన్న పిటిషన్‌పై హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జగన్ అభ్యర్థనపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. దీంతో వ్యక్తిగత హాజరు మినహాయింపు ఇవ్వాలన్న మోమోను జగన్ తరఫు న్యాయవాది వెనిక్కి తీసుకున్నారు. కొంత సమయం ఇస్తే వ్యక్తిగతంగా విచారణకు హాజరవుతారని చెప్పారు. ఇందుకోసం వారం రోజులు సమయం ఇవ్వాలని జగన్ తరఫు న్యాయవాది కోరగా.. ఈనెల 21 వరకు న్యాయస్థానం సమయం ఇచ్చింది. యూరప్ పర్యటనకు వెళితే ఈ నెల 14వరకు కోర్టుకు హాజరు కావాలని గతంలోనే సీబీఐ కోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

## అశ్రునయనాల మధ్య
# అందెశ్రీ అంత్యక్రియలు

## పాడెమోసి ప్రేమ చాటుకున్న సీఎం రేవంత్

**హాజరైన పలువురు నేతలు..మంత్రులు..కళకారులు**

**పోలీసుల గౌరవ వందనం మధ్య**

**అంత్యక్రియలు పూర్తి**

**అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం**

**ఆయన పేరు శాశ్వతంగా నిలిచేలా ప్రయత్నిస్తా**

**పద్మశ్రీ కోసం గతంలోనే కేంద్రానికి లేఖ రాసా**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,నవంబర్11:** అశ్రు నయనాల మధ్య ప్రకృతి కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ముగిశాయి. ప్రభుత్వ అధికారిక లాంఛనాల నడుమ ఘట్‌కేసర్‌లోని ఎన్ఎఫ్‌సీ నగర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసులు మూడు సార్లు గాలిలోకి కాల్పులు జరిపిన తర్వాత అంతిమ సంస్కారాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం అందెశ్రీ అంతిమయాత్ర ప్రారంభమైంది. అంతకుముందు లాలాపేటలోని అందెశ్రీ నివాసం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్‌కేసర్ వరకు అంతిమయాత్ర నిర్వహించారు. అంతమయాత్రలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మాజీ ఎంపీలు వీ.హనుమంతరావు, సర్వే సత్యనారాయణ, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క పాల్గొన్నారు. అందెశ్రీ భౌతికకా యానికి నివాళులు అర్పించారు. అందెశ్రీ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. మంగళవారం ఉదయం ఘట్కేసర్ చేరుకున్న సీఎం.. అందెశ్రీ అంత్యక్రియలకు హాజరయ్యారు. అందెశ్రీ కుటుంబ సభ్యులను సీఎం రేవంత్ రెడ్డి ఓదార్చారు. లాలాపేట్ జయశంకర్ స్టేడియం నుంచి తార్నాక, ఉప్పల్ మీదుగా ఘట్కేసర్ వరకు అంతిమయాత్ర సాగింది. అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రి యలు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. అంది శ్రీ అంత్యక్రి యల్లో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్, పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, వి. హనుమంతరావు పాల్గొన్నారు. రచయిత అందెశ్రీ మరణం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా సీఎం అందెశ్రీ పాడెమోసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రాజకీయ నేతలను నేరుగా కలవనని చెప్పిన అందెశ్రీ, ఆ తరువాత మీడియా మధ్యమం ద్వారా కలిశాం.. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా ఆప్తుడిని కోల్పోయిన బాధను కలిగించింది అన్నారు. అందెశ్రీకి సముచిత న్యాయం కల్పిస్తాం.. ఆయన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. జీవితా ంతం తెలంగాణ కోసం జీవించిన వ్యక్తి.. కళాకారుడిగా, రచయితగా ఆర్థికంగా ఎంత ఇబ్బంది పడ్డారో అందరికి తెలుసు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఉన్నంత వరకు అందెశ్రీ కీర్తి శాశ్వతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయన రచించిన రచనలు 20 వేల నిప్పుల వాగు పుస్తకాలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో అందుబాటులో పెడతాం అన్నారు. అందెశ్రీ అభిమానుల నుంచి సూచనలు తీసుకుంటాం.. ఏనాడు ఆర్థిక ఇబ్బంది గురించి ఆరోగ్యం గురించి ఆలోచించని వ్యక్తి అందెశ్రీ.. అతడ్ని కోల్పోవడం బాధాకరంగా ఉంది.. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాశా, ఈ విషయంపై ప్రధాని మోడీని కలిసి విజ్ఞప్తి చేస్తాను.. అందుకు కేంద్రమంత్రులు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. అందెశ్రీ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. అలాగే ఆయన రచించిన జయజయహే తెలంగాణ పాటను పాఠ్యాంశంగా తీసుకొస్తామని తెలిపారు. అందెశ్రీ రచనలను పుస్తక రూపంలో తీసుకొస్తామని చెప్పారు. అందెశ్రీ నిప్పుల వాగు పుస్తకం ఒక గైడ్ అన్నారు. అందెశ్రీ రచనలు అన్ని లైబ్రరీల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామని.. ఆయన పేరు, స్ఫూర్తి శాశత్వంగా ఉండేలా చూస్తామన్నారు. అందెశ్రీ పాట, మాట గొప్ప స్ఫూర్తిని ఇచ్చిందని.. ఎన్నో సందర్భాల్లో ఇద్దరం కలిసి అనేక కీలక అంశాలపై చర్చించామని గుర్తు చేసుకున్నారు. అందెశ్రీని కలిసినప్పుడల్లా సొంత అన్నను కలిసినట్టుగా ఉండేదన్నారు. గద్దర్ తో పాటు అందెశ్రీ పాటు తెలంగాణ ఉద్యమానికి ఎంతో బలాన్ని ఇచ్చాయని అన్నారు. అందెశ్రీ జయజయహే పాట తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి నింపిందని.. అందుకే జయజయహే పాటను రాష్ట్ర గీతంగా గుర్తించామని తెలిపారు. ఆయన పేరుతో ఒక స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అందెశ్రీ వ్యక్తిగతంగా తన మనసుకి దగ్గరి వ్యక్తి అని.. ఆయన లేని లోటు నా కుటుంబానికి వ్యక్తిగతంగా తీరని లోటన్నారు. అందెశ్రీకి పద్మశ్రీ ఇవ్వాలని గత ఏడాది కేంద్రానికి లేఖ రాశామని కానీ అవార్డు రాలేదన్నారు. ఈ సంవత్సరం కూడా కేంద్రానికి లేఖ రాస్తామని.. ఆయనకు పద్మశ్రీ గౌరవం దక్కేలా కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సహకరించాలని కోరారు.

## నిందితులను కఠినంగా శిక్షస్తాం

**కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి**

**న్యూఢిల్లీ,నవంబర్11:** ఢిల్లీలోని ఎర్రకోట కారు పేలుడు ఘటనపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. పేలుడు ఘటనపై భద్రతా, దర్యాప్తు సంస్థలు సమగ్ర విచారణ చేస్తున్నాయని, నిందితులను కఠినంగా శిక్షిస్తాం అని చెప్పారు. బాధితులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు. ఈ చర్యను శాంతికి భంగం కలిగించే పిరికి ప్రయత్నంగా పేర్కొన్నారు. ఢిల్లీలో మంగళవారంమీడియా సమావేశంలో రక్షణ శాఖ మంత్రి మాట్లాడారు. 'ఎర్రకోట కారు పేలుడు ఘటనపై దేశంలోని భద్రతా, దర్యాప్తు సంస్థలు సమగ్రంగా దర్యాప్తు జరుపుతున్నాయి. దర్యాప్తు వివరాలు త్వరలోనే వెల్లడిస్తాము. నా దేశ ప్రజలకు హామీ ఇస్తున్నా.. ఎట్టి పరిస్థితుల్లోనూ పేలుడుకు బాధ్యులను వదిలిపెట్టం. నిందితులను కఠినంగా శిక్షిస్తాం. బాధితులకు ప్రభుత్వం న్యాయం చేస్తుంది' అని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్, నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీతో సహా పలు ఏజెన్సీలు దర్యాప్తులో భాగం కానున్నాయి. దిల్లీ పేలుడు ఘటనపై దేశంలోని దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయని.. త్వరలో ప్రమాదానికి సంబంధించిన వివరాలు వెల్లడిస్తామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. దాడికి కారణమైనవారిని వదిలిపెట్టమని.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజే శారు. ఇదిలా ఉంటే కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన మంగళవారం కీలక సమావేశం జరుగుతోంది.

## బాంబు దాడి నిందితులను
# వదలబోం..

## భూటాన్ పర్యటనలో ప్రధాని మోడీ హెచ్చరిక

**బాధాతప్త**



**న్యూఢిల్లీ,నవంబర్11:** దిల్లీలోని ఎర్రకోట వద్ద బాంబు దాడికి పాల్పడిన నిందితులను ఎట్టిపరిస్థి తుల్లోనూ వదిలిపెట్టబోమని ప్రధాని నరేంద్ర మోడీ హెచ్చరిం చారు. దేశంలోని పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేశాయని.. దాడికి గల కారణాలను దర్యాప్తు సంస్థల అధికారులు త్వరలో వెల్లడించను న్నారని తెలిపారు. అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఎట్టిపరిస్థితుల్లో నూ వదలబోమని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబా లకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ భూటాన్ పర్యటనలో ఉన్నారు. ఆ దేశ రాజధాని థింపులో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బాంబు పేలుడు వెనక ఉన్న కుట్రదారులను వదలబోమని.. బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెడతామన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఏజెన్సీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. ఢిల్లీ పేలుడు మనసు కలిచి వేసింద న్నారు. భూటాన్ పర్యటనలో ఉన్న మోడీ.. ఢిల్లీ పేలుడుపై స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. చాలా బాధాకరమైన హృదయంతో భూటాన్ వచ్చాను. బాధితుల దు:ఖాన్ని అర్థం చేసుకున్నాం. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం. ఢిల్లీ బాంబ్ పేలుడు సూత్రధారులను విడిచిపెట్టబోం. కుట్రదారులను చట్టం ముందు నిలబెడతాం. ఇప్పటికే ఉగ్ర కుట్ర మూలాలను గుర్తించాం. ఢిల్లీ ఘటనపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూనే ఉన్నాం. పేలుడుపై అర్ధరాత్రి వరకు సమీక్షలు చేస్తూనే ఉన్నాం. బాధితుల వెంట దేశమంతా ఉందని మోడీ తెలిపారు. రెండు రోజుల పర్యటన కోసం ప్రధాని మోడీ మంగళవారం ఉదయం భూటాన్ వెళ్లారు. పర్యటన ముగించుకుని బుధవారం ఢిల్లీకి చేరుకోనున్నారు. అనంతరం రేపు సాయంత్రం 5:30 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# బీహార్‌లో ఎన్‌డిఏకే పట్టం

**మరోమారు నితీశ్‌కు బీహారీల ఓటు**

**అన్ని ఎగ్జిట్ సర్వేల ఫలితాలు ఎన్‌డిఏకు అనుకూలం**



**పాట్నా,నవంబర్11:** దేశంలో అతి పెద్ద రాష్ట్రాల్లో ఒకటైన బీహర్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. దీంతో ఈ ఎన్నికల్లో రాష్ట్ర ఓటరు ఏ పార్టీకి పట్టం కడతాడంటూ దేశవ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ ఎన్నికల్లో విజయవకాశాలు ఎన్డీయే కూటమికి ఉన్నాయంటూ పలు సర్వేలు స్పష్టం చేశాయి. మరి ఈ సర్వేల ఫలితాలు నిజమవుతాయా అనేది తెలియాలంటే.. నవంబర్ 14వ తేదీ వరకు ఆగాల్సి ఉంది. బీహర్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలకు రెండు విడతలుగా పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో 67 శాతానికిపైగా ఓటింగ్ నమోదు అయినట్లు ఇప్పటికే అధికారులు ప్రకటించారు. ఈ ఎన్నికల వేళ.. ఓటర్లు భారీగా పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. దీంతో ఎన్డీయే కూటమి, మహాఘట్‌బంధన్ ల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. మరోవైపు బీహర్‌లో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు సుడిగాలి పర్యటనలు నిర్వహించారు. అలాగే లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం ఆ రాష్ట్రంలో ఇటీవల యాత్ర చేపట్టారు. బిహార్‌లో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల పోరు ముగియడతో ఎగ్జిట్ పోల్ అంచనాలు వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. ఆయా సర్వేలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెల్లడించాయి. వీటిలో ఎక్కువగా అధికార 'ఎన్డీయే'కు బిహారీలు మరోసారి పట్టం కట్టనున్నట్లు పేర్కొన్నాయి. అధికార పక్షానికి మెజార్టీ మార్కు 122 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు అంచనాకు వచ్చాయి. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్‌సురాజ్ పార్టీ అంతగా ప్రభావం చూపలేదని తెలిపాయి. బిహార్‌లో అధికార ఎన్డీయే 133-159 స్థానాల్లో విజయం సాధిస్తుందని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది. మహాగఠ్‌బంధన్‌కు 75-101 సీట్లు వచ్చే అవకాశం ఉందని తెలిపింది. ప్రశాంత్ కిశోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీకి 0-5 స్థానాలు, ఇతరులు 2-8 స్థానాల్లో విజయం సాధించవచ్చని అంచనా వేసింది. దైనిక్ భాస్కర్ ఎన్డీయేకు 145-160 సీట్లు, మహాగఠ్‌బంధన్‌కు 73-91 సీట్లు రావచ్చని అంచనా వేసింది.

ఎన్డీయేకు 147-167, విపక్షాలకు 70-90 స్థానాలు ఇతరులకు 2-8 స్థానాలు వస్తాయని మ్యాట్రిజ్ అంచనా వేసింది. పీపుల్స్ ఇన్‌సైట్ కూడా ఎన్డీయేకు 133-148, విపక్షాలకు 87-102 సీట్లు, ఇతరులకు 3-6 వస్తాయని పేర్కొంది. జన్‌సురాజ్ పార్టీకి మాత్రం 0-2 స్థానాల్లో గెలుపొందే అవకాశం ఉందని తెలిపాయి. మొత్తంగా బీజేపీ సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమికి ప్రధాన ఎగ్జిట్ పోల్ సర్వేలు పట్టం కట్టాయి. ఎన్డీయే కూటమి తిరిగి అధికారంలోకి రాబోతోందని తెలిపాయి. మెజారిటీకి 122 సీట్లు అవసరం కాగా, ఈ నాలుగు సర్వేల్లోనూ ఎన్డీయే దూసుకుపోయింది. జేవీసీ ఎగ్జిట్ పోల్ అంచనా ప్రకారం ఎన్డీయే 135 నుంచి 150 సీట్లు గెలుచుకుంటుంది. ఇండియా కూటమికి 83 నుంచి 103 సీట్లు వస్తాయి. డీవీసీ రీసెర్చ్ (ఆ÷ఎఅ స!బ!సజీఇ౯ఠ) పోల్స్ సర్వే ప్రకారం ఎన్డీయే 137 నుంచి 152 సీట్లు గెలుచుకుంటుంది. మహాగఠ్‌బంధన్ 83 నుంచి 98 సీట్లు, జన్‌సురాజ్ 2 నుంచి 4, ఇతరులు 4 నుంచి 8 సీట్లు గెలుచుకుంటారని తెలిపింది. చాణక్య సర్వే ప్రకారం ఎన్డీయే 130 నుంచి 138 సీట్లు గెలుచు కుంటుంది. ఎంజీబీ 100 నుంచి 108, ఇతరులకు 3 నుంచి 5 సీట్లు వస్తాయి. టైమ్స్ నౌ సర్వే ప్రకారం ఎన్డీయే 129 సీట్లు గెలుచుకుంటుంది. ఎంజీబీ 86 సీట్లు, జేఎస్‌పీ 2 సీట్లు, ఇతరులు 3 సీట్లు దక్కిచుకుంటారు.

# గచ్చిబౌలిలో సంధ్యా శ్రీధర్‌రావుకు హైకోర్టు చుక్కెదురు

- ఎఫ్‌సీఐ లే ఔట్ రహదారుల ఆక్రమణపై తీవ్ర వ్యాఖ్యలు
- బాధిత ప్లాట్ యజమానులకు అండగా ఉంటామని హైకోర్టు హామీ
- రహదారులు, పార్కులను వెంటనే పునరుద్ధరించాలంటూ హైడ్రాకు ఆదేశం

**హైదరాబాద్, నవంబర్ 11**




గచ్చిబౌలిలోని ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లే ఔట్‌లో జరిగిన భారీ రహదారి ఆక్రమణల వ్యవహారంపై హైకోర్టు మంగళవారం ఘాటుగా స్పందించింది. సంధ్యా కన్వెన్షన్ యజమాని శ్రీధర్‌రావు చేపట్టిన నిర్మాణాలను కోర్టు తీవ్రమైన ఉల్లంఘనగా పేర్కొంది. "ఒకసారి లే ఔట్ ఆమోదించాక, దాని పరిమితులు మారవు. రహదారులు, పార్కులు వ్యక్తిగత ఆస్తులుగా మార్చుకోవడం చట్టానికి విరుద్ధం," అని జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి వ్యాఖ్యానించారు. హైడ్రా అధికారులు ఇప్పటికే రహదారులపై జరిగిన ఆక్రమణలను తొలగించిన విషయం విధితమే. అయితే ఆ చర్యలపై సంధ్యా శ్రీధర్‌రావు హైకోర్టును ఆశ్రయించడంతో కేసు మళ్లీ విచారణకు వచ్చింది. విచారణ సందర్భంగా హైకోర్టు ఆక్రమణల తీరుపై, స్థానికులపై చూపిన ఒత్తిడిపై ఘాటుగా వ్యాఖ్యలు చేసింది. న్యాయమూర్తి స్పష్టంగా పేర్కొంటూ"సొసైటీ లే ఔట్ నియమాలను ఉల్లంఘించి నిర్మాణాలు జరపడం సరైంది కాదు. ప్రజల రహదారులు ఎవరి వ్యక్తిగత సొత్తు కావు" అని హెచ్చరించారు. బాధిత ప్లాట్ యజమానులు కూడా ఈ సందర్భంగా కోర్టు ఎదుట తమ గోడును వ్యక్తపరిచారు. సంధ్యా శ్రీధర్‌రావు తన ప్రభావంతో తప్పుడు కేసులు పెట్టించడం, దాడులు చేయడం, తమ ప్లాట్లలోకి ప్రవేశించకుండా అడ్డుకోవడం వంటి అనేక ఘటనలు జరిగినట్లు వివరించారు. అంతేకాకుండా, సుప్రీంకోర్టు కూడా ఇంతకుముందు సంధ్యా శ్రీధర్‌రావుపై రూ.10 లక్షల జరిమానా విధించిన విషయాన్ని వారు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. బాధితుల వాదనలను విన్న హైకోర్టు, హైడ్రా అధికారుల చర్యలను సమర్థిస్తూ, రహదారుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించింది. "ఈ కేసులో న్యాయం జరిగేలా హైకోర్టు పర్యవేక్షణ కొనసాగుతుంది. బాధితులకు న్యాయం చేయడం మా ధర్మం," అని జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి అన్నారు. హైడ్రా భూసర్వే చేసి రహదారుల పాత సరిహద్దులను గుర్తించి తిరిగి ఆరంభించాలనీ, పార్కులను యథాతథంగా పునరుద్ధరించాలని సూచించారు. అంతేకాకుండా, సొసైటీ లే ఔట్‌లో పునరుద్ధరణకు అడ్డంకులు కల్పిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కూడా హైకోర్టు హెచ్చరించింది. "ప్రైవేట్ వ్యక్తులు పబ్లిక్ ప్రాపర్టీపై కన్నేసినప్పుడు ప్రభుత్వ యంత్రాంగం మూగబోయే పరిస్థితి రావద్దు," అని వ్యాఖ్యానించింది. రహదారుల పునరుద్ధరణ పూర్తయ్యే వరకు హైడ్రా అధికారులు నియమితంగా నివేదికలు సమర్పించాలని ఆదేశించింది. హైకోర్టు ఈ కేసు తుది విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది. అప్పటివరకు రహదారుల స్థితిగతులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని హైడ్రా అధికారులను ఆదేశించింది. గచ్చిబౌలి ప్రాంతంలో జరుగుతున్న ఈ కేసు, నగరంలో పెరుగుతున్న రియల్ ఎస్టేట్ ఆక్రమణలపై గట్టి హెచ్చరికగా నిలుస్తోందని న్యాయవర్గాలు అభిప్రాయపడ్డాయి.

# బీజాపూర్‌లో భీకర ఎన్‌కౌంటర్

- ఆరుగురు మావోయిస్టుల మృతి - నలుగురు గాయపడినవారు అరెస్టు
- ఇంద్రావతి నేషనల్ పార్క్‌లో ఉదయం 10 గంటల నుంచి కాల్పులు కొనసాగినట్లు సమాచారం
- భారీ ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న భద్రతా దళాలు

**బీజాపూర్, నవంబర్ 11**



ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో మంగళవారం ఉదయం మావోయిస్టులు, భద్రతా దళాల మధ్య ఉధృతమైన ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇంద్రావతి నేషనల్ పార్క్ పరిసరాల్లో జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందగా, నలుగురు గాయపడ్డారని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనను బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధ్రువీకరించారు. ఎన్‌కౌంటర్ ఉదయం పది గంటల సమయంలో ప్రారంభమై గంటల తరబడి కొనసాగిందని అధికారులు తెలిపారు. భద్రతా దళాలు నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ లో భాగంగా అడవుల్లో శోధన చేపట్టగా, అక్కడ దాక్కున్న మావోయిస్టులు ఆకస్మికంగా కాల్పులు ప్రారంభించినట్లు సమాచారం. ప్రతిగా డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, బీజాపూర్, దంతేవాడ దళాలు దీటుగా బదులిచ్చాయి. సెర్చ్ ఆపరేషన్ ముగిసిన అనంతరం భద్రతా బలగాలు సంఘటనా స్థలాన్ని పరిశీలించగా, ఆరుగురు మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. వారితో పాటు ఇన్సాస్ రైఫిల్స్, స్టెన్‌గన్, 303 రైఫిల్స్, పేలుడు పదార్థాలు, ఇతర యుద్ధ సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ పీ మాట్లాడుతూ, ఎన్‌కౌంటర్ ప్రాంతంలో అదనపు భద్రతా బలగాలను పంపినట్లు తెలిపారు. గాయపడ్డ నలుగురు నక్సల్స్‌ను అరెస్టు చేసి బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్పీ యాదవ్ వెల్లడించారు. భవిష్యత్‌లో ఇలాంటి నక్సల్ దాడులను అరికట్టేందుకు బలగాలు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటు వేసిన హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్

**కుటుంబ సమేతంగా పోలింగ్ బూత్‌కు హాజరు**

**ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనది : హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్**

**హైదరాబాద్, నవంబర్ 11**



జూబ్లీహిల్స్ శాసన సభ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికలో హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధుర నగర్‌లోని శ్రీనిధి విశ్వభారతి హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ 132 వద్ద కుటుంబ సమేతంగా హాజరై ఓటు వేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. మీడియాతో మాట్లాడిన రంగనాథ్ ప్రజలందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు వృథా చేయకూడదని, సమాజంలో మార్పు కోరుకునే వారు ముందుగా ఓటు వేయాలని అన్నారు. "ఓటు మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది. బాధ్యతగా, ఆలోచించి ఓటు వేయాలి" అని సూచించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి రంగనాథ్ ప్రత్యేకంగా పిలుపునిచ్చారు. మొదట ఓటు వేసి, ఆ తర్వాత మిగతా పనులు చేసుకోవాలని సూచించారు. "ఓటు వేయడం ఒక్క కర్తవ్యం మాత్రమే కాదు, అది ఒక బాధ్యత. ప్రతి ఓటు మన సమాజ నిర్మాణానికి బలమైన అస్త్రం" అని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో ప్రజలలో ఉత్సాహం స్పష్టంగా కనిపిస్తోంది. హైడ్రా కమిషనర్ వంటి అధికారులు స్వయంగా ఓటు వేయడం ప్రజలకు ప్రేరణగా మారిందని పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న అధికారులు తెలిపారు.

## అందె శ్రీ మరణం సాహితీ లోకాని తీరని లోటు

**కవి రచయిత దేవులపల్లి రమేశ్**

**సిద్దిపేట, నవంబర్ 11**



తెలంగాణ సాహిత్య శిఖరం, తెలంగాణ ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ మరణం సాహితీ లోకానికే కాకుండా తెలంగాణ ఉద్యమ చరిత్రకు తీరని లోటు అని నంగునూర్ మండల కేంద్రానికి చెందిన కవి, రచయిత దేవులపల్లి రమేశ్, అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమంలో అందెశ్రీ రాసిన గేయాలు తన అక్షరాన్ని ఇందనంగా మార్చి ప్రజల్లో నిత్య చైతన్యాన్ని జ్వలింప చేసిన చేసిన గొప్ప సాహిత్య యోధుడు అందె శ్రీ. నిత్యం పేదల పక్షాన గొంతుకగా వినిపించిన మట్టి మనిషి, అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా, తెలంగాణ రాష్ట్ర అధికార గీతమైన "జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం " గేయంగా నిత్యం ప్రజల గుండెల్లో నిలిచి ఉంటారని, అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు సంజయ్ గౌడ్, తెలుగు రాజశేఖర్,కవి, రచయిత గడ్డం లింగ స్వామి, తెలుగు రాజశేఖర్, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిట్‌పోల్స్‌లో కాంగ్రెస్‌కు ఆధిక్యం

- బీఆర్ఎస్ సమీప పోటీలో
- నవంబర్ 14న తుది ఫలితాలు వెలువడనున్నాయి



**హైదరాబాద్, నవంబర్ 11**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ ముగియడంతో ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు వెలువడ్డాయి. మూడు ప్రధాన పార్టీల మధ్య జరిగిన ఈ త్రిముఖ పోటీ రాజకీయ ఉత్కంఠను పెంచగా, ప్రాథమిక అంచనాలు కాంగ్రెస్ వైపే అనుకూలంగా ఉన్నట్లు సర్వేలు సూచిస్తున్నాయి. 5 గంటల వరకు పోలింగ్ 48.42 శాతంగా నమోదవగా, సాయంత్రం 6 గంటల లోపు క్యూలైన్‌లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. %ఎవీ=% సర్వే ప్రకారం, కాంగ్రెస్‌కు 48.31 శాతం ఓట్లు రానున్నాయని అంచనా. బీఆర్ఎస్‌కు 43.18 శాతం, బీజేపీకి 5.84 శాతం ఓట్లు లభించే అవకాశముంది. చాణక్య స్ట్రాటజీస్ అంచనాల ప్రకారం కూడా కాంగ్రెస్ 46 శాతం, బీఆర్ఎస్ 43 శాతం, బీజేపీ 6 శాతం ఓట్లు సాధించవచ్చని తెలిపింది. ఇదే తరహాలో స్మార్ట్ పోల్ సర్వే కూడా కాంగ్రెస్‌ను ముందంజలో ఉంచింది. ఆ సర్వేలో కాంగ్రెస్ 48.2 శాతం, బీఆర్ఎస్ 42.1 శాతం, బీజేపీ 7.6 శాతం, ఇతరులకు 2.1 శాతం ఓట్లు పడతాయని అంచనా వేశారు. ఈ ఉపఎన్నికకు కారణమైన మాగంటి గోపినాథ్ మృతి తర్వాత ఆయన భార్య సునీత బీఆర్ఎస్ తరఫున బరిలోకి దిగగా, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్‌రెడ్డి పోటీ చేశారు. మూడు ప్రధాన పార్టీలు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నాయి. పోలింగ్ శాంతియుతంగా ముగియగా, ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరగనుంది. రాజకీయ విశ్లేషకులు చెబుతున్నదేమిటంటే నగర ఓటర్లలో యువత, మహిళల మద్దతు ఈసారి కాంగ్రెస్‌కు ఊతమిచ్చిందని, అయితే బీఆర్ఎస్ కూడా పట్టణ ఓటు బ్యాంక్‌ను రక్షించుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. చివరి ఫలితాలు కాంగ్రెస్ అంచనాలనూ నిలబెడతాయా, లేక బీఆర్ఎస్ తిరుగుబాటు చేస్తుందా అన్నది నవంబర్ 14న తేలనుంది.

## ఢిల్లీ పేలుడు ఘటనపై పాక్ మీడియా ప్రధాన కవరేజ్

- డాన్, జియో న్యూస్, ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ సహా పత్రికల్లో ఫ్రంట్ పేజ్ స్టోరీ
- భారత ప్రభుత్వం హైఅలర్ట్ ప్రకటించినట్లు రాసిన పాక్ మీడియా
- ఉగ్రవాద నిరోధక చట్టం కింద దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్న కథనాలు

**న్యూ ఢిల్లీ, నవంబర్ 11**



దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం సాయంత్రం జరిగిన భారీ పేలుడు దేశాన్ని కుదిపేసింది. చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలోని సుభాష్ మార్గ్ మెట్రో స్టేషన్ వద్ద సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 17 మంది తీవ్రంగా గాయపడ్డారు. భారత మీడియా సంస్థలు ఈ ఘటనను విస్తృతంగా కవర్ చేసి ఫ్రంట్ పేజీల్లో ప్రధానంగా ప్రచురించాయి. ఈ ఘటనకు అంతర్జాతీయ ప్రతిస్పందన కూడా లభించింది. ముఖ్యంగా పాకిస్థాన్ మీడియా సంస్థలు ఢిల్లీ పేలుడు ఘటనను తమ పత్రికల ఫ్రంట్ పేజీల్లో ప్రచురించాయి. డాన్, జియో న్యూస్, ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్, ద న్యూస్ ఇంటర్నేషనల్, పాకిస్థాన్ టుడే వంటి ప్రముఖ పత్రికలు, టెలివిజన్ ఛానల్స్ తమ వెబ్‌సైట్లలో ఈ ఘటనను ప్రధాన కథనంగా ఉంచాయి. పాక్ మీడియా కథనాల ప్రకారం, ఎర్రకోట సమీపంలోని కారులో అనుమానాస్పద పేలుడు సంభవించిందని పేర్కొంది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హోంమంత్రి అమిత్‌షా, ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారని కూడా వివరించింది. ఉగ్రవాద నిరోధక చట్టం కింద ఈ కేసులో దర్యాప్తు జరుగుతోందని ఢిల్లీ పోలీసులను ఉదహరిస్తూ రాసుకొచ్చింది. భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించినట్లు పాక్ మీడియా తెలిపింది. అంతర్జాతీయ స్థాయిలో ఈ ఘటనపై చర్చ నడుస్తుండగా, పేలుడు వెనుక ఉగ్రవాద కుట్ర ఉన్నదనే అనుమానాలపై దర్యాప్తు సంస్థలు దృష్టి సారించాయి. ఢిల్లీ పోలీసు, %చీ×ూా% సంయుక్తంగా విచారణ కొనసాగిస్తున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి.

# జూబ్లీహిల్స్‌లో ముగిసిన పోలింగ్

**- సాయంత్రం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదు - క్యూ లైన్‌లో ఉన్న వారికి ఓటేసే అవకాశం**

**- షేక్‌పేట డివిజన్‌లో పోలీసుల లాఠీఛార్జి - పలువురు ఎమ్మెల్యేలపై కేసు నమోదు**





**హైదరాబాద్,నవంబర్11:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో పోలింగ్ శాతం తక్కువగా నమోదయ్యింది. గత పక్షం రోజులుగా హోరాహోరీ ప్రచారం చేసి, ఓట్లను అర్థించిన ఓటర్లు పెద్దగా స్పందించ లేదు. ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్ పక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. పోలింగ్ సమయం ముగిసే నాటికి క్యూలైన్లలో నిల్చున్న వారందరికీ ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. యూసుఫ్‌గూడ మహబూబ్ ఫంక్షన్ హాల్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దొంగ ఓట్ల విషయంలో నిలదీసిన బీఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడ్డారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు పార్టీల నేతలకు సర్దిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే సాయంత్రం 5 గంటల సమయం వరకు 47.16 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా పోలింగ్ దాదాపు 50 శాతం వరకు చేరుకునే అవకాశం ఉంది. ఈ నెల 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ మందకొడిగా సాగినప్పటికీ నియోజకవర్గంలోని కొన్ని డివిజన్లలో మాత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా షేక్‌పేట డివిజన్ లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో, పోలీసులు రంగంలోకి దిగి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. అక్కడ పోలింగ్ బూత్‌లు 4, 5, 6, 7, 8 వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమిగూడారు. వాళ్లు హడావిడి చేయడంతో పోలీసులు వెళ్ళిపోవాలని వార్నింగ్ ఇచ్చారు.. కానీ, గులాబీ కార్యకర్తలు వెనక్కి తగ్గకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. పలువురు కార్యకర్తలను బూత్ ఏరియాస్ నుంచి చెదరగొట్టడానికి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఉద్రిక్తత వెనుక నాన్-లోకల్స్ ఇష్యూ ఉంది.. ఎన్నికల నిబంధనల ప్రకారం? నాన్-లోకల్స్ నియోజకవర్గంలో తిరగకూడదు. అయినప్పటికీ, బీఆర్ఎస్ మాజీ మంత్రులు, నాయకులు బూత్‌ల వద్దకు వచ్చి హడావిడి చేస్తూ? ఓటర్లను ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఇరు వర్గాల మధ్య పెద్ద గొడవ జరగడంతో పోలీసులు ఇరు వర్గాలను చెల్లాచెదురు చేయాల్సి వచ్చింది. ఒకవైపు ఓటింగ్ పర్సంటేజ్ మంద కొడిగా సాగుతుంటే? మరోవైపు బస్తీలలో ఓటర్లను డబ్బులతో ఇన్‌ఫ్లూయెన్స్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, డబ్బులు అందకపోవడం వల్ల కూడా ఓటర్లు ఓటింగ్‌కు రావట్లేదని ఓపెన్‌గా మాట్లాడుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజ కవర్గంలో ఉప ఎన్నిక అనివార్య మైంది. దీంతో బీఆర్ఎస్ తరపున మాగంటి సునీత, కాంగ్రెస్ తరపున నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. ఇదిలావుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘిం చిన పలువురిపై హైదరాబాద్ పోలీసులు 3 కేసులు నమోదు చేశారు. ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, రామచంద్రనాయక్, రాం దాస్‌పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, మెతుకు ఆనంద్‌పై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదైనట్టు పోలీసులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నట్లు హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విధానంలో ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియామవళిని గౌరవిం చాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బీహార్‌లో ముగిసిన రెండోదశ పోలింగ్

**- అత్యధికంగా 67.14శాతం ఓటు హక్కు వినియోగం**

**- ఓటేసిన దాదాపు 1.75 కోట్ల మంది మహిళలు - కృష్ణగంజ్‌లో అత్యధికంగా 76.2 శాతం పోలింగ్**

**పాట్నా,నవంబర్11:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల రెండో దశ పోలింగ్ ముగిసింది. చెదురుముదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని ప్రకటించారు. 20 జిల్లాల పరిధిలోని 122 సీట్లకు మంగళవారం పోలింగ్ జరిగింది. ఈ విడతలో 3.7కోట్ల మంది ఓటర్లకు గాను.. పోలింగ్ సమయం ముగిసే సమయానికి అత్యధికంగా 67.14శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. తొలి విడతలోనూ రికార్డు స్థాయిలో 65.9శాతం పోలింగ్ నమోదైన విషయం తెలిసిందే. దీంతో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల చరిత్రలోనే ఈసారి అత్యధిక పోలింగ్ నమోదైనట్లు తెలుస్తోంది. దాదాపు 1.75 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల కమిషన్ తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం 5 గంటల వరకు 67.14 శాతం పోలింగ్ నమోదు అయింది. కృష్ణగంజ్‌లో అత్యధికంగా 76.2 శాతం పోలింగ్ నమోదు అయింది. కతిహార్‌లో 75.23 శాతం, పూర్ణిమలో 73.79 శాతం, సుపాల్‌లో 70.69 శాతం, పూర్వీ చంపారణ్‌లో 69.31 శాతం పోలింగ్ నమోదు అయింది. కొన్ని ప్రాంతాల్లో అత్యల్ప పోలింగ్ శాతం నమోదు అయింది. నవాడలో 57.11 శాతం, రోహ్తాస్‌లో 60.69 శాతం, మధుబణిలో 61.79 శాతం, అర్వాల్‌లో 63.06 శాతం పోలింగ్ నమోదు అయింది. ఇక, ఎన్నికలు జరిగిన 122 స్థానాల్లో వివిధ ప్రధాన పార్టీల నేతలతో సహా 1,302 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 2000లో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 62.57శాతం నమోదు కాగా.. ఇప్పటివరకు ఇదే గరిష్ఠం. లోక్‌సభ ఎన్నికల విషయానికొస్తే.. 1998లో అత్యధికంగా 64.6శాతం పోలింగ్ నమోదైంది. మొత్తంగా రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఈసారి రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# గత ఐదేళ్లలో పెట్టుబడులకు భయపడ్డారు

**ఇప్పుడు సానుకూల వాతావరణంతో రాక**

**కాకినాడలో పలు సంస్థలకు మంత్రి నారాయణ శంకుస్థాపన**

**కాకినాడ,నవంబర్11:** గత ఐదేళ్లలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎవరూ ముందుకు రాలేదని.. ఇక్కడ ఉన్న పారిశ్రామికవేత్తలు కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోయారని మంత్రి నారాయణ అన్నారు. జిల్లాలో మంత్రి నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా పలు పరిశ్రమల ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపన చేశారు. కాకినాడ పోర్టులో ఎమ్ఏటీ మెరైన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ విస్తరణ,పెద్దాపురంలో సంతోషిమాత కారుగేటర్స్ పరిశ్రమ, తునిలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ. .పెట్టుబడిదారులు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సరిగా ఉందో లేదో ముందుగా చూసుకుంటారని తెలిపారు. గత ఐదేళ్లలో ఏపీలో అరాచక పాలన ఉందని విదేశీ పెట్టుబడిదారులు చెప్పారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పన కోసం ముందుకెళ్తున్నామని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కూడా పెట్టుబడుల కోసం విదేశాలకు వెళ్లి వచ్చారని తెలిపారు. రాష్ట్రంలో 10 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 7.5 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చేలా పారిశ్రామిక వేత్తలతో ఒప్పందాలు జరుగనున్నాయన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు పరిశ్రమలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బదులు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో సీఎం ముందుకెళ్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలను సమానంగా అభివృద్ధి చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళు తున్నామని చెప్పారు. పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా పాలసీలు తీసుకొచ్చి సబ్సిడీలు కూడా ఇస్తున్నామన్నారు. కాకినాడ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అనేక అవకాశాలు ఉన్నాయని.. కాకినాడ పోర్టు అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే కొండబాబు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.

# యువత భవిష్యత్ కోసమే కూటమి కృషి

**సంస్థల ఏర్పాటుతో యువతకు ఉద్యోగావకాశాలు**

**గూగుల్ రాకతో మారనున్న ఎపి ముఖచిత్రం: కేశవ్**

**అనంతపురం,నవంబర్11:** యువత భవిత కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సెరికల్చర్ కార్యాలయ ప్రాంగణంలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పయ్యావుల మాట్లాడుతూ.. ఈనెల 13, 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే వ్యాపార భాగస్వామ్య సదస్సు కు 51 దేశాల నుంచి వస్తున్నారని.. ఒప్పందాలు జరుగు తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గాలను అధిగమించి చంద్ర బాబు నాయుడు బ్రాండ్ చూసి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయ న్నారు. గూగుల్ సంస్థ అమెరికా తర్వాత ఏపీలో అతిపెద్ద పెట్టుబడి పెట్టిందని చెప్పుకొచ్చారు. కేవలం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇక్కడికి వచ్చినట్లు మంత్రి తెలిపారు. గతంలో మైక్రోసాఫ్ట్ తెస్తే యువతకు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాలు వచ్చాయని గుర్తుచేశారు. తాజాగా ఏఐ వచ్చాక గూగుల్ డేటా సెంటర్ వస్తోంద న్నారు. గూగుల్‌తో పాటు ఏఐని వాడుకునే ఇతర పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయని అన్నారు. ఇది మూడుతరాల వారిని అదుకుంటుందని తెలిపారు. జగన్ చెప్పినట్లు నాలుగు రేకులు వేసే షెడ్ కాదని వ్యాఖ్యలు చేశారు. విశాఖ ప్రపంచంలోనే పెద్ద డేటా సెంటర్ కాబోతోందన్నారు. భవిష్యత్‌తరాలు ఎలా బాగుపడతాయని జగన్ ఆలోచిస్తే బాగుంటుందని హితవు పలికారు. హంద్రీనీవాలో అన్ని పంపులు పని చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. వీలైనన్ని ఎక్కువ నీరు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. రైతులు బాగుంటే.. పరిశ్రమలు వస్తే... రాష్ట్ర ఎకానమీ బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామన్నారు. రేపు విశాఖలో అద్భుతాలు జరగబోతున్నా యన్నారు. గతంలో కార్పోరేట్ సంస్థలు ఇక్కడికి వచ్చేందుకు భయపడ్డాయన్నారు. కానీ నేడు పెట్టుబడులు పెట్టండి... ఉద్యోగాలు ఇవ్వండని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అడుగుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.







# సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు అవసరం

**ఎక్స్ వేదికగా డిప్యూటీ సిఎం పవన్ ఆశాభావం**

**అమరావతి,నవంబర్11:** సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. సెక్యులరిజం రెండు మార్గాల్లో ఉంటుందని, మత విశ్వాసాల రక్షణ, గౌరవం అంశంలో రాజీ ఉండదని ఆయన అన్నారు. మన సనాతన ధర్మం అత్యంత ప్రాచీనమైందని, నాగరికతతో ఆ ధర్మం వర్థిల్లుతున్నదని, ఇలాంటి సమయాల్లో సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.

తన ఎక్స్ అకౌంట్‌లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం ఓ పోస్టు చేశారు. ఆ పోస్టులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ సమాజం కోసం ఆ బోర్డు ఉండాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కేవలం యాత్రా స్థలం మాత్రమే కాదు అని, అది పవిత్ర ఆధ్యాత్మిక యాత్రకు కేంద్రమని, తిరుపతి లడ్డూ కేవలం స్వీటు మాత్రమే కాదు అని, అదొక భావోద్వేగం అన్నారు. మన స్నేహితులు, కుటుంబీకులు, దగ్గరవారికి ఆ లడ్డూను ఎంతో ప్రేమతో పంచిపెడుతామని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇది మనలో ఉన్న సామూహిక నమ్మకానికి, విశ్వాసాన్ని చాటుతుందన్నారు. ప్రతి ఏడాది సగటును 2. 5 కోట్ల మంది భక్తుల తిరుమలను దర్శించుకుంటారని, సనాతన విధానాలు అవలంబిస్తున్న వారి మనోభావాలను దెబ్బతీయాలని చూసినా, లేక హేళన చేసినా, అది కేవలం బాధను మాత్రమే కలిగించదు అని, లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసినట్లు అవుతుందని పవన్ కళ్యాణ్ అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ఎక్స్‌లో తిరుపతి లడ్డూపై ఓ పత్రిక రాసిన కథనాన్ని రీపోస్టు చేశారు. టీటీడీ లడ్డూ తయారీ కోసం ఉత్తరాఖండ్‌కు చెందిన డెయిరీ సంస్థ నెయ్యి సరఫరాలో అక్రమాలకు పాల్పడినట్లు ఆ కథనం పేర్కొన్నది. ఒక్క పాలచుక్కను కూడా సేకరించని ఆ సంస్థ ఎలా 68 లక్షల కేజీ నెయ్యిని సరఫరా చేసిందని కథనంలో ప్రశ్నించారు. 2019 నుంచి 2024 వరకు ఆ డెయిరీ సంస్థ సుమారు 250 కోట్ల ఖరీదైన నెయ్యిని టీటీడీకి సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**రుచికరమైన భోజనం అందచేత**

**భూదాన్ పోచంపల్లి పాఠశాలను పరిశీలించిన కలెక్టర్**

**యాదాద్రి భువనగిరి, నవంబర్11 :** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, రుచికరమైన భోజనం అందించడం జరుగుతుందని, పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. విద్యార్థులతో కలిసి కింద కూర్చొని భోజనం చేశారు. రోజు ఈ విధంగానే భోజనం పెడుతున్నారా, పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతిలో విద్యార్థుల గణిత సామర్థ్యాన్ని ఆయన పరిక్షించారు. ఈ విద్యా సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఎక్కువ మార్కులు వచ్చిన 250 మంది విద్యార్థులకు సైకిల్ అందజేస్తామని తెలిపారు. విద్యార్థులకు టాయిలెట్స్, వాటర్ పైప్ లైన్ కనెక్షన్లు ఇవ్వాలని ఆర్‌డబ్ల్యూఎస్ ను ఆదేశించారు. పాఠశాలలో నైట్ వాచ్‌మెన్ లేకపోవడంతో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని దృష్టికి తీసుకురాగా పోలీసులు పెట్రోలింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జూలూరు పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, గతంలో 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతు న్నాయని, లారీలు టార్పాలిన్ కవర్స్, గన్ని బ్యాగుల కొరత లేదన్నారు. ట్యాబ్ ఎంట్రీ చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని, ఇప్పటివ రకు జిల్లాలో రూ.30 కోట్లు రైతుల ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు. ఆరుగాలం కష్టపడి రైతన్నలు తమ ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్మవద్దని, చివరి గింజ వరకు ధాన్యనీ కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్ర మంలో తాసీల్దార్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ గౌడ్ పాల్గొన్నారు.

# కిడ్నాప్ అయిన బాలిక క్షేమం

**స్కూల్ నుంచి తీసుకెళ్లిన సమీప బంధువు**

**డబ్బుకోసం డిమాండ్...పోలీసులు పసిగట్టడంతో పరార్**

**కోనసీమ,నవంబర్11:** అమలాపురంలో సోమవారం మిస్సింగ్ అయిన బాలిక ఆచూకీ లభ్యమైంది. పి గన్నవరం మండలం ఎర్రం శెట్టి వారి పాలెం వద్ద పాపను భవాని స్వాములు గుర్తించారు. దీంతో బాలిక కుటుంబ సభ్యులతో పాటు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అమలాపురం పట్టణంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో బాలిక ఐదవ తరగతి చదువుతుంది. సోమవారం సాయంత్రం మేనమామ వరుస అయిన వ్యక్తి పాపను తన వెంట తీసుకెళ్లాడు. అతడు తొలుత కాకినాడకు తీసుకెళ్లి.. తిరిగి స్వగ్రామమైన పి గన్నవరంకు తీసుకొచ్చాడు. డబ్బు కోసం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి.. గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో సీసీ ఫుటేజ్ ని పోలీసులు పరిశీలించగా... కిడ్నాపర్ బాలికను తీసుకెళ్లినట్లు గుర్తించారు. పాపను తీసుకెళ్లిన కిడ్నాపర్.. పి గన్నవరం సమీపంలోని 20 ఎకరాల అరటితోటలో దాక్కున్నాడు. అమలాపురం పట్టణ సీఐ వీరబాబు ఆధ్వర్యంలో రాత్రంతా పాప కోసం పోలీసులు ముమ్మరంగా గాలించారు.

ఈ క్రమంలో మంగళవారం ఉదయం కిడ్నాపర్.. పాపని బెల్లంపూడి వైపు నడిపించుకుంటూ తీసుకెళ్తుండగా భవానీ స్వాములు గుర్తు పట్టారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు పాపను ఆమె తండ్రి కముజు రమణకు అప్పగించారు. మరోవైపు నిందితుడు పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. బాలిక తిరిగి తమ చెంతకు రావడంతో.. ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విశాఖ సిఐ సదస్సులో భారీ భద్రత

**అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత**




**అమరావతి,నవంబర్ 11:** విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు-2025 దృష్ట్యా ప్రత్యేక దృష్టి సారించారు. ప్రపంచ దేశాల నుంచి అనేకమంది పారిశ్రామిక వేత్తలు, వివిపిలు రానుండడంతో భద్రతపై చర్యలు తీసుకుంటున్నారు. విశాఖలో అణవణువు గాలించి ప్రత్యేక చర్యలకు ఉపక్రమించాలరు. ఈక్రమంలోపోలీసు ఉన్నతాధికారులతో హోం మంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైర్ సేఫ్టీ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రముఖులు, ప్రతినిధులు ఉండే హోటళ్ల వద్ద భద్రతపై దృష్టి పెట్టాలన్నారు. విశాఖ నగరం డ్రోన్, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటుందని, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. శాఖల మధ్య సమన్వయానికి వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేయాలన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్కే బీచ్, తెన్నేటి పార్కు, రుషికొండ తీరాల్లో గజఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు ముందుగా తెలియజేయాలని సూచించారు.

# పార్టీ పదవులను త్వరలోనే భర్తీ చేస్తాం

**- ప్రతిపక్షంలో ఉన్న స్ఫూర్తితోనే సాగాలి - జిల్లా కో ఆర్డినేటర్లతో మంత్రి లోకేశ్**



**అమరావతి,నవంబర్ 11:** పెండింగ్‌లో ఉన్న అన్ని పార్టీ పోస్టులు త్వరితగతిన భర్తీ చేస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. అన్ని జిల్లాల్లో పార్లమెంటరీ పార్టీ కార్యాలయాలు, నియోజకవర్గ స్థాయిలో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు స్థలాలు గుర్తించి త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జోనల్ కోఆర్డినేటర్లతో మంగళవారం మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మంత్రి దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు మంత్రితో జోనల్ కోఆర్డినేటర్లు మంతెన సత్యనారాయణ రాజు, భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, బీదా రవిచంద్ర యాదవ్, దామాచర్ల సత్య, సుజయ్ కృష్ణ రంగారావు, దీపక్ రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, వేపాడ చిరంజీవి రావు, మందలపు రవి, పెళ్లకూరు శ్రీనివాస రెడ్డి తదితరులు సమావేశమయ్యారు. ప్రతిపక్షంలో ఉండి పోరాడినట్లే అధికారంలోనూ జోనల్ కోఆర్డినేటర్లు పని చేయాలని సూచించారు. పార్టీ అధికారం వచ్చిం దని ఎవరూ నిర్లక్ష్యంతో ఉండకూ డదని అన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఉన్న కసి, అధికారంలోనూ కొనసాగాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేసుకుని పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. ఇన్చార్జ్ మంత్రులతో సమన్వయం చేసుకుంటూ స్థానిక ఎన్నికల వ్యూహరచన చేయాలని ఆదేశించారు. జనసేన, బీజేపీ పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న చోట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్‌ల సమన్వయం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న నియోజకవర్గాలకు తెలుగుదేశ పార్టీ ఇన్చార్జ్‌లను త్వరలోనే నియమి స్తామని మంత్రి ప్రకటించారు. ప్రతి నియోజకవ ర్గానికి ఎమ్మెల్యేలు వెళ్లి పార్టీ వ్యవహారాలపై సమీక్షించాల న్నారు. ఎమ్మెల్యేలు తప్పనిసరిగా గ్రీవెన్స్ నిర్వహించేలా పర్యవేక్షించాలని కోరారు. అర్జీలు ఇచ్చే వారికి ఎమ్మెల్యే స్థాయి లేదా ఇన్చార్జ్ మంత్రి స్థాయిలోనే సమస్య పరిష్కారమ వ్వాలని సూచించారు. ఎమ్మెల్యేలకు కార్యకర్తలకు సమన్వయం పెంచే బాధ్యత జోనల్ కోఆర్డినేటర్లదేన న్నారు. జోనల్ కోఆర్డినేటర్ల పనితీరును ప్రతీ నెలా సమీక్షిస్తా మని చెప్పారు. జోనల్ కోఆర్డినేటర్లే పార్టీకి అన్నీ తామై వ్యవహరించాలని సూచించారు. ఇన్చార్జ్ మంత్రులకు ఎమ్మెల్యేలకు మధ్య సమన్వయం పెంచటం, ఎమ్మెల్యేలతో సమస్య ఉన్న చోట ఇన్చార్జ్ మంత్రిని కూర్చోపెట్టి పరిష్కరించే బాధ్యతను కోఆర్డినేటర్లు తీసుకోవాలని పేర్కొన్నారు. వైసీపీ పెట్టిన అక్రమ కేసులపై సమీక్షించి చట్టపరంగా పరిష్కరిద్దామని తెలిపారు.

# మొంథా తుపాన్ నష్టం నుంచి గట్టెక్కించండి

**- ఆంధ్రప్రదేశ్‌కి అదనపు నిధులు కేటాయించండి**

**- కేంద్ర మంత్రి చౌహాన్‌కు చంద్రబాబు వినతి - గంటపాటు ఇరువురు నేతల చర్చలు**



**అమరావతి,నవంబర్11:** ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, పీడీఎంసీ స్కీం కింద ఆంధ్రప్రదేశ్‌కి అదనపు నిధులు కేటాయించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం అమరావతి లోని సీఎం క్యాంప్ కార్యాల యంలో సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ సమావేశమ య్యారు. ఈ సందర్భంగా దాదాపు గంటపాటు వీరి సమావేశమై య్యారు. రాష్ట్రంలో వ్యవసాయం, మైనర్ ఇరిగేషన్ తదితర అంశాలపై వీరిరువురు చర్చించారు. మొంథా తుపాన్ వల్ల జరిగిన నష్టాన్నికేంద్ర మంత్రి చౌహన్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. ఇక మైనర్ ఇరిగేషన్ కింద సాగు చేసే రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సహకారించాలని చౌహన్‌ను సీఎం చంద్రబాబు కోరారు. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాలకు కలిపి మొత్తం రూ.695 కోట్లు ఇవ్వాలని ఆయనను సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద తోతాపూరి రైతులకు ఇచ్చిన మద్దతు ధరలో కేంద్ర ప్రభుత్వ వాటాను సైతం విడుదల చేయాలన్నారు. ఆ క్రమంలో కేంద్ర ప్రభుత్వ వాటా కింద ఇవ్వాల్సిన రూ.100 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం చంద్రబాబు కోరారు. గుంటూరు పర్యటనకు వచ్చిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఆహ్వానం మేరకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్.. అమరావతిలోని క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. గుంటూరు జిల్లా వెంగళాయపాలెంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ పర్యటించారు. నల్లపాడు లయోలా స్కూల్‌లో ఆయన పైలాన్ ఆవిష్కరించారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా వెంగళాయపాలెం చెరువు వద్ద రూ.1.20 కోట్లతో చేసిన అభివృద్ధి పనులని శివరాజ్ సింగ్ చౌహన్ పరిశీలించారు. అనంతరం వెంగళాయపాలెం చెరువును కేంద్ర మంత్రి చౌహన్ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ.. పురాతన వెంగళాయపాలెం చెరువుని అత్యాదునికంగా పునరుద్ధరించార న్నారు. వెంగళాయపాలెం చెరువు ద్వారా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగాయని వివరించారు. వెంగళాయపాలెం చెరువు ద్వారా పశువులకు తాగునీరు లభిస్తుందని పేర్కొన్నారు. మత్స్య సంపద పెంచడానికి, బోటింగ్ సౌకర్యానికి ఈ చెరువుని వినియోగించుకోవచ్చని సూచించారు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఓపెన్ థియేటర్.. ప్రజలకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని ఇస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహన్‌తో కలిసి పెమ్మసాని చంద్రశేఖర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, మహ్మద్ నజీర్, గల్లా మాధవితోపాటు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. మరోవైపు మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో కేంద్ర బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఈ తుఫాన్ కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. అనంతరం మంగళవారం అమరావతిలో సీఎం చంద్రబాబును కలిసి.. జరిగిన నష్టాన్ని కేంద్ర బృందం సోదాహరణగా వివరించింది.

# ఆ ముగ్గురి కలయికతో అద్భుతమైన ప్రగతి

**ఇకనుంచి అంతా నన్ను మామా అని పిలవండి**

**గుంటూరు జిల్లా పర్యటనలో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్**



**గుంటూరు,నవంబర్11:** ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలయిక అద్భుతమని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కొనియాడారు. ఈ ముగ్గురూ కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. గుంటూరు జిల్లాలో పర్యటించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ్‌లో ప్రజలు నన్ను మామ అని పిలుస్తారు.. ఇకపై ఏపీ వారికి కూడా నేను మామనే అని వ్యాఖ్యానించారు. గుంటూరు జిల్లా వెంగళాయపాలెం చెరువు వద్ద వాటర్ షెడ్ పథకం కింద రూ.1.20 కోట్లతో చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మొక్కలు నాటారు. బావిలో నుంచి స్వయంగా నీళ్లు తోడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వెంగళాయపాలెం చెరువు పునరుద్ధరణ చూశాక చాలా సంతోషం వేసిందని శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. పురాతన చెరువును అత్యాధునికంగా తీర్చిదిద్దారని తెలిపారు. దీనిద్వారా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పశువులకు తాగునీరు లభిస్తుందని అన్నారు. మత్స్య సంపద పెంచడానికి, బోటింగ్ సౌకర్యానికి చెరువును ఉపయోగించవచ్చన్నారు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ఓపెన్ థియేటర్ వంటివి ప్రజలకు ఆనందాన్ని ఆరోగ్యాన్ని పంచుతాయని చెప్పారు. దేశవ్యాప్తంగా ఇదే తరహాలో చెరువుల పునరుద్ధరణ చేస్తానని మాటిచ్చారు. కేంద్రమంత్రి హోదా కంటే కూడా ప్రజలకు సేవ చేయడం కోసమే ఆంధ్రాకు వచ్చానని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ప్రజా సేవను దైవ పూజగా భావిస్తానని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో నన్ను మామ అని అంటారని.. ఇకపై ఏపీ ప్రజలకు కూడా నేను మామనే అని వ్యాఖ్యానించారు.

# కర్నూలులో అతిపెద్ద బెవరేజస్ ఫ్యాక్టరీ : మంత్రి టిజి భరత్ వెల్లడి

**కర్నూలు,నవంబర్11:** కర్నూలు జిల్లా బ్రాహ్మణపల్లిలో రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బ్రాహ్మణపల్లిలో మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. ప్రపంచంలో రెండవ అతిపెద్ద బేవరేజెస్ ప్లాంట్ కర్నూల్ జిల్లాకు తీసుకొచ్చామన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇది సాధ్యమైందని తెలిపారు. మెక్సికో తర్వాత రెండో ప్లాంట్ కర్నూలుకు వచ్చిందని చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద రెండో ప్రాజెక్ట్ కర్నూలులో నెలకొల్పుతున్నారని తెలిపారు. మూడు వేల కోట్లతో రిలయన్స్ కర్నూలులో పెట్టుబడులు పెడుతోందని... దాదాపు ఐదు వేల మందికి ఉపాధి లభించనుందని వెల్లడించారు.

కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ప్లాంట్‌ను అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్లాంట్ రావడం వల్ల స్థానిక యువతకు భారీగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఎయిర్ పోర్ట్‌లో శిక్షణా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సిగాచి కెమికల్స్ ఓర్వకల్లుకు కెమికల్ ఎ÷-లాంట్ వచ్చిందని తెలిపారు. ప్రతి జిల్లాల్లో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ తెలిపారన్నారు. సెమీ కండక్టర్ పరిశ్రమకు రూ.23 కోట్లతో మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. సీబీఎన్ బ్రాండ్‌తోనే పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం, సీఎం చంద్రబాబు కొనసాగితే ఏపీ అభివృద్ధిలో దూసుకెళ్తుందని.. అలాంటి లీడర్ నాయకత్వాన్ని మళ్ళీ గెలిపించుకోవాలని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

# డాక్టర్ ఉమర్ సూత్రధారిగా గుర్తింపు

**పేలుడులో అమోనియం నైట్రేట్ వాడినట్లు అనుమానం**

**ఎలా పేల్చాడన్న దానిపై ఆరా తీస్తున్న భద్రతా బలగాలు**

**న్యూఢిల్లీ,నవంబర్11:** ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన కారు పేలుడు ఘటనకు చెందిన దర్యాప్తు కొనసాగుతున్నది. సూసైడ్ బాంబర్ డాక్టర్ ఉమర్ ఎలా ఆ కారును పేల్చి ఉంటాడని ఆరా తీస్తున్నారు. అయితే అమోనియం నైట్రేట్ ఫ్యూయల్ ఆయిల్‌ను వాడడం వల్లే భారీ స్థాయిలో పేలుడు జరిగినట్లు అంచనా వేస్తున్నారు. హై ఇంటెన్సిటీ బ్లాస్ట్‌కు ఏఎన్ఎఫ్‌వోనే కారణం కావొచ్చు అని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే పేలుడు ఘటన జరిగిన సమీపంలో అమోనియం నైట్రేట్ ఆనవాళ్లను ఫోరెన్సిక్ అధికారులు గుర్తించారు. ఫిదాయిన్ తరహాలో ఆత్మహుతి దాడికి పాల్పడ్డాడు. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్‌లో డాక్టర్ ఉమర్ పాత్ర ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఆ సిటీలోని పలు ప్రదేశాల నుంచి సుమారు 2900 కేజీల ఆర్డీఎక్స్‌ను సోమవారం రికవరీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎర్రకోట్ సమీపంలో కారు పేలిన సమయంలో.. దాంట్లో ఉమర్ ఒక్కడే ఉన్నట్లు క్లారిటీ ఇచ్చారు. అమోనియం నైట్రేట్ చాలా శక్తివంతమైన పేలుడు పదార్థాం. దీన్ని సాధారణంగా పరిశ్రమ పేలుళ్లకు వినియోగిస్తుంటారు. గతంలో ఉగ్రవాదులు పలుమార్లు ఈ రసాయనాన్ని వాడారు. ఐఈడీల్లో దీన్ని వినియోగించినట్లు తెలుస్తున్నది. శక్తివంతమైన పేలుడు ధాటికి పలు మీటర్ల దూరంలో ఉన్న వాహనాల అద్దాలు కూడా పగిలిపోయాయి. చాలా దూరంలో ఉన్న బిల్డింగ్‌ల్లోనూ ఆ శబ్దం వినిపించింది. టెర్రర్ మాడ్యూల్‌తో లింకున్న ఇద్దరు డాక్టర్లను పట్టుకోవడంతో.. భయాందోళనకు గురైన డాక్టర్ ఉమర్ ఈ పేలుడుకు పాల్పడి ఉంటాడని అంచనా వేస్తున్నారు.

# వరదబాధితులకు ప్రభుత్వం తక్షణ సాయం

**రూ.12.99 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు**

హైదరాబాద్,నవంబర్ 11: మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన వరద బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరద బాధిత కుటుంబాలకు రూ.12.99 కోట్లు తక్షణ సాయం అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసిన విషయం తెలసిందే. ఈ క్రమంలో వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలతో దెబ్బతిన్న ఇళ్ళకు రూ.15,000 చొప్పున సాయం అందిస్తూ రెవిన్యూ విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. జిల్లా కలెక్టర్లు పంపించిన నివేదికల ప్రకారం 15 జిల్లాల్లో 8662 ఇండ్లు దెబ్బతినగా.. వీరికి తక్షణ సాయంగా రూ.12.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నారు. ÷ూగా.. అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగు రోజులు రాష్ట్రంలోని 16 జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కోతగూడెం, నల్గొండ జిల్లాలు భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమైన విషయం తెలిసిందే.

# ఢిల్లీ పేలుళ్ల ఘటనలో ఆందోళనకర విషయాలు

**ఉగ్రవాద కార్యకలాపాలకు నిధుల సేకరణ**

**పట్టుబడ్డ మహిళ డాక్టర్ షాహీన్ కీలక పాత్ర**

**న్యూఢిల్లీ,నవంబర్ 11:** ఢిల్లీ పేలుళ్ల ఘటన తీరుతెన్నులతో దర్యాప్తు సంస్థలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. విద్యావంతులు అతివాదంవైపు మొగ్గు చూపుతున్న వైనంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఫరీదాబాద్ ఉగ్రకుట్ర భగ్నం తరువాత ఢిల్లీ ఎర్రకోట సమీపంలో పేలుళ్లు సంభవించిన విషయం తెలిసిందే. ఇక ఫరీదాబాద్‌లో పలువురు ఉగ్రవాదుల అరెస్టు అనంతరం డా.ఉమర్ అప్రమత్తమై ఢిల్లీలో కారుతో ఆత్మాహుతి దాడికి దిగాడని పోలీసులు భావిస్తున్నారు. ఇక ఫరీదాబాద్ ఉదంతంలో పట్టుబడ్డ మహిళ డాక్టర్ షాహీన్.. ఉగ్రవాదులకు నిధుల సేకరణలో కీలకంగా వ్యవహరించినట్టు అనుమానిస్తు న్నారు. ప్రస్తుతం ఆమెను విచారిస్తున్నారు. డా.షాహీన్ సయీద్ యూపీ వాస్తవ్యురాలు. ఆత్మాహుతి దాడి చేసిన ఉగ్రవాది ఉమర్‌కు ఆమె తెలుసని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఫరీదాబాద్ ఉగ్ర కుట్రలో కీలక నిందితుడిగా ఉన్న ముజమ్మిల్‌తో ఆమెకు సంబంధం ఉందని కూడా తెలుస్తోంది. భారత మహిళల్లో మతోన్మాదాన్ని రెచ్చగొట్టేందుకు పాక్ ఉగ్ర సంస్థ జైష్-ఏ- మహమ్మద్ ప్రయత్నాలతో డా.షాహీన్ అతివాదంవైపు మళ్లినట్టు తెలుస్తోంది. ఇతర మహిళలను తమ కార్యకలాపాల్లో చేర్చుకునేందుకు కూడా ప్రయత్నించినట్టు సమాచారం. తమ ఉగ్ర కార్యకలాపాల కోసం నిందితులు దాదాపు రూ.45 లక్షలు సేకరించినట్టు ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ అంశంలో డా. షాహీన్ కీలకంగా వ్యవహరించింది. డాక్టర్‌గా తనకున్న నేపథ్యం, పరిచయాల మాటున ఆమె నిధుల సమీకరణకు సహకరించింది. సంక్షేమ కార్యక్రమాల మాటున ముజమ్మిల్, ఉమర్, షాహీన్ మధ్య వైద్య సీక్రెట్‌గా సమాచార మార్పిడి జరిగినట్టు తెలుస్తోంది. ఈ కార్యక్రమాల మాటునే వారు నగదు అక్రమ రవాణా కార్యకలాపాలను కప్పిపుచ్చారు. ఇక అల్ ఫలాలా నెట్వర్క్‌తో డా.షాహీన్‌కు ఉన్న సంబంధంపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు దర్యాప్తు సంస్థలు దర్యాప్తును ముమ్మరం చేశాయి.

# గత టిటిడి బోర్డు అనైతిక చర్యలు

**- అవి గుణపాఠంగా ముందుకు సాగాలి- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**



**అమరావతి,నవంబర్11 :** గత టీటీడీ బోర్డు పరిపాలనా వైఫల్యం, అనైతిక చర్యలు తిరుమల పవిత్రతను దెబ్బ తీశాయని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఆ నమ్మక ద్రోహం ప్రస్తుత టీటీడీ బోర్డుకు ఒక లోతైన పాఠంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తిరుమల పవిత్రతను పునరుద్ధరించడానికి, లక్షలాది మంది భక్తుల విశ్వాసాన్ని తిరిగి పొందడానికి నిరంతరం కృషి చేయాలని చెప్పారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ మంగళ వారం సాయంత్రం తన ఎక్స్‌ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'బోర్డు, అధికారులు, ఈఓ, జేఈఓ నుంచి ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, విక్రేతల వరకు టీటీడీని నడుపుతున్న ప్రతి ఒక్కరికీ మీ పాత్ర కేవలం హోదా లేదా బిరుదు కాదు. లక్షలాది మంది సనాతనులకు దైవిక సేవ చేయడానికి ఒక పవిత్ర అవకాశం. ఆర్థిక నివేదికలు, నాణ్యత నియంత్రణ, ఆడిట్‌ల నుంచి విరాళాల నిర్వహణ వరకు అన్ని కార్యకలాపాలలో పూర్తి పారదర్శకతను పాటించాలి. అన్ని వివరాలను బహిరం గంగా అందుబాటులో ఉంచాలని కోరుతున్నాను. సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును స్థాపించడం భవిష్యత్తు కోసం ఒక ముందడుగు. ధర్మాన్ని రక్షించడం, దాని కోసం నిలబడటం ప్రతి ఒక్క సనాతనికి సమిష్టి బాధ్యత. దేశవ్యాప్తంగా ఉన్న మన దేవాలయాలన్నింటినీ సమాజం.. భక్తులే స్వయంగా నిర్వహించాలని నా ఆకాంక్ష'

# రష్మిక మూవీ గర్ల్‌ఫ్రెండ్ సక్సెస్ మీట్

## ముఖ్య అతిథిగా వస్తోన్న విజయ్




నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన సూపర్ హిట్ చిత్రం ది గర్ల్ ఫ్రెండ్ సినిమా కు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా.. దీక్షిత్ శెట్టి కథానాయకుడిగా నటించాడు. గీతా ఆర్ట్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. వీకెండ్‌తో కాకుండా వీక్ డేస్‌లో కూడా ఈ చిత్రానికి హౌస్ ఫుల్ బోర్డులు కనిపించాయి. అయితే ఈ సినిమా సాధించిన విజయం పట్ల చిత్రబృందం నవంబర్ 12న సక్సెస్ మీట్ నిర్వహించ బోతుంది. ఈ సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా స్టార్ నటుడు విజయ్ దేవరకొండ రాబోతున్నట్లు తెలుస్తుంది. దీంతో ఈ వేడుక మరింత గ్రాండ్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఎంగేజ్‌మెంట్ తర్వాత రష్మిక, విజయ్ ఒకేసారి వేదిక మీద కనిపిం చబోతుం డటంతో ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గర్ల్ ఫ్రెండ్ సినిమా కథ విషయానికి వస్తే.. భూమా (రష్మిక మందన్న) పీజీ చేయడానికి హైదరాబాద్ లోని ఓ కాలేజ్ లో జాయిన్ అవుతుంది. అదే కాలేజ్ లో పీజీ చేయడానికి వచ్చిన విక్రమ్ (దీక్షిత్ శెట్టి) భుమాని చూసి ఇష్టపడతాడు. భూమా కూడా విక్రమ్ ని ఇష్టపడుతుంది. విక్రమ్ కి జెలసీ, పోసిస్సివెన్స్ ఎక్కువ. తనది పాత కాలం మనస్తత్వం. విక్రమ్ తో రోజులు గడుప తున్నకొద్ది భూమాకి కొన్ని విషయాలు అర్ధమవుతూ వస్తుంటాయి. రిలేషన్షిప్ లో ఓ చిన్న బ్రేక్ కావాలని ఆడుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది? విక్రమ్ ఎలా రియాక్ట్ అయ్యాడు ? ఈ కథలో దుర్గా పాత్ర ఏమిటి? చివరికి భూమా ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది మిగతా కథ.

# బ్యాడ్ గర్ల్ చూడదగ్గ మూవీ అంటున్న శోభిత




ఇండస్ట్రీలో వివాదాస్పదమైన సినిమాలు చాలానే ఉన్నాయి. బ్యాడ్ గర్ల్ చిత్రంపై అక్కినేని కోడలు శోభితా ప్రశంసలు కురిపించింది. ప్రస్తుతం ఈ న్యూస్ నెట్టింట వైరల్ గా మారింది. అక్కినేని కోడలిని అంతగా మెప్పించిన సినిమా ఏది అంటే.. బ్యాడ్ గర్ల్ అంజలి శివరామన్ ప్రధాన పాత్రలో వర్ష భరత్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం బ్యాడ్ గర్ల్. వెట్రిమారన్, అనురాగ్ కశ్యప్ నిర్మించిన ఈ సినిమా టీజర్ రిలీజ్ అయినప్పటి నుంచే వివాదాలను ఎదుర్కొంటుంది. ఒక బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన అమ్మాయి.. తన యుక్త వయస్సులని లైంగిక కోరికల గురించి చెప్పడం, వాటిని తీర్చుకోవడానికి తహతహలాడడం లాంటివి చూపించడంతో బ్రాహ్మణ సంఘాలు మండిపడ్డాయి. ఈ సినిమాను బ్యాన్ చేయాలనీ డిమాండ్ చేశాయి. ఇక బ్యాడ్ గర్ల్ సినిమా సెప్టెంబర్ లో రిలీజ్ అయ్యి మిక్స్డ్ టాక్ ను అందుకుంది. వివాదం వలన ఎక్కువ పేరు తెచ్చుకోలేకపోయిన ఈ సినిమా ఈ నెల నుంచే జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతుంది. సినిమా బావున్నా కూడా వివాదం అవుతుందేమో అన్న భయంతో ఎవరు కూడా ఈ చిత్తం÷–రపై స్పందించలేదు. తాజాగా అక్కినేని కోడలు శోభితా మాత్రం బ్యాడ్ గర్ల్ చిత్రం తనకు బాగా నచ్చిందని పోస్ట్ పెట్టింది. 'బ్యాడ్ గర్ల్.. నన్ను నవ్వించింది.. కన్నీళ్లు పెట్టించింది. మంచి సినిమా చూసిన అనుభూతిని అందించింది. అందరూ చూడాల్సిన సినిమా.. ముఖ్యంగా అమ్మాయిలకు ఈ చిత్రాన్ని నేను సిఫార్సు చేస్తున్నాను. ఇది మనకోసం.. వర్ష భరత్ మరియు అంజలి శివరామన్ ను అభినందించాలి' అంటూ చెప్పుకొచ్చింది. దీంతో ఒక్కసారిగా ఈ సినిమాపై ఎక్కడలేని హైప్ వచ్చేసింది. మరి అక్కినేని కోడలి పోస్ట్ వలన ఈ సినిమా రాత మారుతుందేమో చూడాలి.

# డింపుల్ హయతికి కలసి వచ్చేనా ?



సునీల్ కుమార్ రెడ్డి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'గల్ఫ్'మూవీతో నాయికగా తెరంగేట్రమ్ చేసిన డింపుల్ హయతీ ఈ మధ్య కాలంలో తన నటనకంటే వివాదాస్పద అంశాలతోనే ఎక్కువగా వార్తల్లో నిలిచింది. 2023లో ఓ పోలీస్ ఆఫీసర్ తో తగవు పడిన విషయం లోనూ, కొద్ది నెలల క్రితం ఇంటి పనమ్మాయి ఇచ్చిన ఫిర్యాదుతోనూ డింపుల్ హయతీ, ఆమె భర్త విక్టర్ డేవిడ్ మీడియాలో కెక్కారు. తెలుగులో రెండేళ్ళ క్రితం గోపీచంద్ 'రామబాణం 'సినిమాలో చివరిగా నటిం చిన డింపుల్ హయతీకి ఆ తర్వాత మరే సినిమాలోనూ ఛాన్స్ దక్కలేదు. అయితే తాజాగా మాస్ మహరాజా రవితేజ నటిస్తున్న 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' లో ఆమె హీరోయిన్ గా నటిస్తోంది. డింపుల్ హయతీతో పాటు ఈ సినిమాలో ఆషికా రంగనాథ్ మరో హీరోయిన్. విశేషం ఏమంటే ఆషికా రంగనాథ్... రవితేజ సరసన నటించడం ఇదే మొదటిసారి కానీ డింపుల్ హయతీ గతంలో రవితేజతో 'ఖిలాడీ' (ఐరత్గి÷జీటతి) మూవీలో నటించిం ది. ఆ సినిమాలో తన గ్లామర్ తో, డాన్స్ తో డింపు ల్ ఆడియెన్స్ ను మెప్పి ంచినా... సినిమా మాత్రం కమర్షియల్ గా సక్సెస్ కాలేదు. ఆ తర్వాత వచ్చిన 'రామబాణం' కూడా నిరాశకే గురిచేసింది. దాంతో ఇప్పుడు అమ్మడి ఆశలన్నీ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమా మీదనే ఉన్నాయి. సంక్రాంతి కానుకగా రాబోతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ఒక వేళ హిట్ అయితే... డింపుల్ హయతీ మళ్ళీ ట్రాక్ లోకి వచ్చే ఆస్కారం ఉంటుంది. మరికొన్ని అవకాశాలు లభించి, కెరీర్ ఇంకొంతకాలంగా సాఫీగా సాగిపోతోంది. లేకపోతే ఇక కష్టమే. ఎందుకంటే... గడిచిన ఏడెనిమిదేళ్ళలో డింపుల్ తెలుగుతో పాటు తమిళ, హిందీ చిత్రాల్లో నటించింది. బట్ ఎందుకో అక్కడ కూడా తనదైన మార్క్ చూపించలేక పోయింది. సో... 'భక్త మహాశయులకు విజ్ఞప్తి' మూవీ డింపుల్ కెరీర్ కు లిట్మస్ టెస్ట్ అనుకోవాల్సి ఉంటుంది.

# ఫిక్షనల్ క్రైమ్ డ్రామా కాంత



మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ కాంత. సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోంది. రానా కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది దుల్కర్ సల్మాన్ టీం. కాంతను ముందుగా లక్కీభాస్కర్‌తోపాటు షూట్ చేయాలనుకున్నాం. ఫస్ట్ లుక్ టెస్ట్ పూర్తి చేసినప్పుడు ఇద్దరు డైరెక్టర్లు అక్కడే ఉన్నారు. ఇద్దరు డైరెక్టర్ల టీమ్స్ కూడా రెండు లుక్స్‌లో ఉన్న కామన్ థింగ్‌ను కనుగొనేందుకు ప్రయత్నించాయి. కాంతలో 80స్ పీరియాడిక్ లుక్‌లో మారిపోవాల్సి ఉంటుంది. మీరు ఈ రెండు లుక్స్ కూడా సరిపోల్చుకోవచ్చు. కాంతలో క్లీన్ షేవ్ లుక్‌లో కనిపించాల్సి రావడంతో అది సాధ్యం కాలేదు. కాంత ప్రొడక్షన్స్ పనుల్లో ఆలస్యం కూడా దీనికి ఒక కారణమంటూ చెప్పుకొచ్చాడు దుల్కర్ సల్మాన్. ఇండియన్ యాక్టర్, సినిమాటిక్ సింగర్‌గా పాపులర్ అయిన ఎంకే త్యాగరాజ భగవతార్ ప్రయాణం స్ఫూర్తిగా సాగే ఫిక్షనల్ క్రైం డ్రామా అని అన్నాడు దుల్కర్ సల్మాన్. అంతేకాదు కాంత సాధారణ పీరియాడిక్ డ్రామా కాదని.. మోడ్రన్ సినిమా చూసిన అనుభూతిని ఇస్తుందని చెప్పారు రానా, దుల్కర్ సల్మాన్. ఇప్పటికే కాంత మూవీ నుంచి చేసిన అమ్మాడివే సాంగ్, రేజ్ ఆఫ్ కాంత ట్రాక్ సినిమాలపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి. కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు.

# సినిమా ప్రమోషన్‌లో రాజమౌళి స్టైలే వేరు

సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడం ఓ ఆర్ట్. అది బాగా తెలిసిన వ్యక్తి రాజమౌళి. ఆయన పబ్లిసిటీ స్ట్రాటజీనే వేరు. ఆయన క్రియేటివ్ ఆలోచనలతో ఆ రీచ్ ఎక్కడికో వెళ్లిపోతుంది. అయితే పబ్లిసిటీలో కూడా రెగ్యులర్‌గా కాకుండా ఆయన కొత్త ఒరవడి తీసుకొస్తారాయన. ప్రస్తుతం మహేష్ బాబుతో చేస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' విషయంలో ఆయన థాట్స్ అన్ని భిన్నంగా ఉన్నాయి. మమూలుగా స్టార్ హీరోల సినిమాలంటే ఎంటైర్ మీడియా అక్కడే ఉంటుంది. ఆయా ఈవెంట్‌లను ఛానళ్లు అన్ని ప్రమోట్ చేస్తాయి. కానీ 15న జరగబోయే గ్లోబ్‌ట్రోట్ ఈవెంట్‌ను జక్కన్న ఎక్స్‌క్లూజివ్‌గా జియో, హాట్‌స్టార్‌కి ఇచ్చేశారు. అలాగే ఈ సినిమా అప్డేట్స్ విషయంలో కూడా కొత్త ఎత్తుగడను ఫాలో అవుతున్నారు. ముందు నుంచీ కూడా ఎలాంటి అప్‌డేట్ ఇవ్వకుండానే సినిమాకు విపరీతంగా హైప్ తీసుకొచ్చిన రాజమౌళి.. ఇప్పుడు ఏ అప్‌డేట్ లేకుండానే డైరెక్ట్‌గా కంటెంట్ మీడియాకు వదిలేస్తున్నారు. ఇందులో విలన్‌గా నటిస్తున్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్ అందుకు ఉదాహరణ. ఆ లుక్ వచ్చేవరకు అది వస్తుందన్న సమాచారం కూడా లేదు.సోమవారం 'సంచారి' అనే పాటను విడుదల చేశారు. దీనిపై కూడా ముందస్తు సమాచారం ఏమీ లేదు. డైరెక్ట్ రిలీజ్ చేసేశారు. ఆ పాట వస్తుందని సినిమా సర్కిల్స్‌లోనే చాలా మందికి తెలీదు. ముందుగా పాట యాపిల్ మ్యూజిక్‌లో స్ట్రీమ్ అయింది, తర్వాత యూట్యూబ్‌లో దర్శనమిచ్చింది. కాకపోతే రిలీజ్ అయిన తర్వాత రావాల్సిన రీచ్ ఇప్పటికే వచ్చేసింది. మామూలుగా ఇలాంటి పాట వస్తుందంటే ఫస్ట్ సింగిల్ వస్తుందని, లేదా ఇంకేదో అప్‌డేట్ ఇస్తామని పోస్టర్ రూపంలో ముందుగా సమాచారం ఇస్తారు. ఏ సమయానికి వస్తుందో సమయం కూడా చెబుతారు. ఈ మధ్యన భారీ బ్జడెట్ చిత్రాలన్నీ చేసే పని ఇదే. కానీ రాజమౌళి తీరు చూస్తుంటే ఆ పాత పద్ధతికి స్వస్తి చెప్పినట్లు అర్థమవుతుంది. ఈ సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి కొత్త పద్ధతి ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది.




## పెద్దిలో రహ్మాన్‌తో జానీ మాస్టర్ ఫోటో చూసి మండిపడుతున్న నెటిజన్లు

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ఇటీవల ఆస్కార్ విజేత, సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్‌తో కలిసి ఒక ఫోటో దిగిన విషయం తెలిసిందే. ఈ ఫోటోను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు జానీ. రామ్ చరణ్ నటిస్తున్న పెద్ది సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఈ ఘటన జరిగి ంది. అయితే జానీ ఈ ఫోటో ను పంచుకున్న వెంటనే కొంత మంది నెటిజన్లు లైంగిక ఆరోపణలు ఎదు ర్కొన్న వ్యక్తితో కలిసి ఫోటో దిగడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ రెహమాన్‌ని తప్పుబట్టడమే కాకుండా జానీ మాస్టర్‌పై విమర్శలు గుప్పించారు. దీనికి సంబంధించిన వివాదం ప్రస్తుతం సోషల్ మీడియా లో హాట్ టాపిక్‌గా మారిం ది. అయితే జానీ మాస్టర్ వివాదం విషయం రెహా మాన్‌కి తెలియదని అందుకే అతనితో కలిసి దిగి ఉంటా డని పలువురు ఆరోపిస్తు న్నారు. సింగర్ చిన్మయ్ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. రెహమాన్ సర్‌కి ఈ వివాదం గురించి తెలియదు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# రెడ్యాల లో ఆధ్యాత్మిక శోభ.

## ఘనంగా అగ్ని ప్రతిష్ట ...

## రెడ్యాల లో 2వ రోజు కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు..

### సకల జీవుల శాంతి, ఆనందం, అభ్యుదయం కోసం చేసే ఆధ్యాత్మిక యజ్ఞం -రాములోరి బ్రహ్మోత్సవాలు..

### రాష్ట్ర సంవిధాన్ కమిటీ సభ్యులు, మాజీ TPCC రాష్ట్ర కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు





తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 12:

సకల జీవుల శాంతి, ఆనందం, అభ్యుదయం కోసం చేసే ఆధ్యాత్మిక యజ్ఞమే శ్రీ సీతారామ చంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అని రాష్ట్ర సంవిధాన్ కమిటీ సభ్యులు, మాజీ %ూజజ% రాష్ట్ర కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఈ నెల 10 నుండి ప్రారంభం అయిన పంచమ వార్షికోత్సవాలు మంగళవారం 2వ రోజుకు చేరాయి.రెడ్యాల గ్రామంలోని ఆలయంలో శ్రీమాన్ కిదాంబి నరసింహ దేశికన్ స్వామి బృందం ఆధ్వర్యంలో యాగశాలలో ద్వారతోరణ ధ్వజకుంభ ఆరాధన, చతుస్థానార్చన, మహాకుంభస్థాపన, అగ్నిప్రతిష్ట, మూలమంత్ర హవన పారాయణాదులు, నిత్యపూర్ణాహుతి, ధ్వజారోహణము, అష్టదిక్పాలక బలి ప్రదానము, మంగళాశాసనం, తీర్థప్రసాదగోష్ఠి, దేవతాహ్వానము, యాగశాలలో నిత్యవిధి హెూమములు, పూర్ణాహుతి, బలిప్రదానం, ఆరగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

**రెడ్యాల గ్రామంలో రెండో రోజు బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి..**

భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి భావంతో ప్రత్యేక పూజలు, నిర్వహించారు. గ్రామం మొత్తం భజనలతో, మంగళ వాయిద్యాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ప్రతి ఏడాది సాంప్రదాయబద్ధంగా జరిగే ఈ వార్షికోత్సవాలు లోక కళ్యాణం కోసం నిర్వహించబడతాయి. ఉదయం దేవాలయ ప్రాంగణంలో స్వామివారి అభిషేకం, ఆలయ పరిసరాల్లో ఆకర్షణగా నిలిచాయి.స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో మా అసోసియేషన్ అధ్యక్షుడు లయన్ బొద్దుపల్లి ఉపేంద్రం, మాజీ దన్నసరి సింగిల్ విండో బ్యాంకు చైర్మన్ ,మాజీ జడ్పిటిసి బండారు వెంకన్న , రాజవర్ధన్ రెడ్డి ,తీగల రాజేందర్ ,%ూదీూఖీ% రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగుర్తి సుధాకర్, నర్సింగం శ్రీనివాస్,ఆలయ అర్చకులు కృష్ణ కిషోర్ త్రిపాఠి ,గ్రామ పెద్దలు ,కుడుముల సురేందర్, సోమయ్య,దేవయ్య,నూకల వెంకటయ్య నర్సింగ హైమా, సుజాత,సరస్వతి, రేణుక ,విజయ, సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీ సీటు కాంగ్రెస్ దే

## పోలింగ్ సరళి అంచనా కాంగ్రెస్‌కు ఆధిక్యం

## -బీఆర్ఎస్ సమీప పోటీలో , బీజేపీ దూరంలోనే..

## -నవంబర్ 14న తుది ఫలితాలు వెలువడనున్నాయి



**తొవ్వ హైదరాబాద్, నవంబర్ 11**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ ముగియడంతో ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు వెలువడ్డాయి. మూడు ప్రధాన పార్టీల మధ్య జరిగిన ఈ త్రిముఖ పోటీ రాజకీయ ఉత్కంఠను పెంచగా, ప్రాథమిక అంచనాలు కాంగ్రెస్ వైపే అనుకూలంగా ఉన్నట్లు సర్వేలు సూచిస్తున్నాయి. 5 గంటల వరకు పోలింగ్ 48.42 శాతంగా నమోదవగా, సాయంత్రం 6 గంటల లోపు క్యూలైన్‌లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. %ఎవీ=% సర్వే ప్రకారం, కాంగ్రెస్‌కు 48.31 శాతం ఓట్లు రానున్నాయని అంచనా. బీఆర్ఎస్‌కు 43.18 శాతం, బీజేపీకి 5.84 శాతం ఓట్లు లభించే అవకాశముంది. చాణక్య స్ట్రాటజీస్ అంచనాల ప్రకారం కూడా కాంగ్రెస్ 46 శాతం, బీఆర్ఎస్ 43 శాతం, బీజేపీ 6 శాతం ఓట్లు సాధించవచ్చని తెలిపింది. ఇదే తరహాలో స్మార్ట్ పోల్ సర్వే కూడా కాంగ్రెస్‌ను ముందంజలో ఉంచింది. ఆ సర్వేలో కాంగ్రెస్ 48.2 శాతం, బీఆర్ఎస్ 42.1 శాతం, బీజేపీ 7.6 శాతం, ఇతరులకు 2.1 శాతం ఓట్లు పడతాయని అంచనా వేశారు. ఈ ఉపఎన్నికకు కారణమైన మాగంటి గోపినాథ్ మృతి తర్వాత ఆయన భార్య సునీత బీఆర్ఎస్ తరఫున బరిలోకి దిగగా, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్‌రెడ్డి పోటీ చేశారు. మూడు ప్రధాన పార్టీలు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నాయి. పోలింగ్ శాంతియుతంగా ముగియగా, ఓట్ల లెక్కింపు నవంబర్ 14న జరగనుంది. రాజకీయ విశ్లేషకులు చెబుతున్నదేమిటంటే నగర ఓటర్లలో యువత, మహిళల మద్దతు ఈసారి కాంగ్రెస్‌కు ఊతమిచ్చిందని, అయితే బీఆర్ఎస్ కూడా పట్టణ ఓటు బ్యాంక్‌ను రక్షించుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. చివరి ఫలితాలు కాంగ్రెస్ అంచనాలనూ నిలబెడతాయా, లేక బీఆర్ఎస్ తిరుగుబాటు చేస్తుందా అన్నది నవంబర్ 14న తేలనుంది.

# డిండి కాదు రైతులకు నీళ్లు రావు

## డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆలస్యం పై జాగృతి అధ్యక్షురాలు కవిత ఆవేదన

## - డిండి లిఫ్ట్ పూర్తైతే వేలాది కుటుంబాలకు లాభం

## ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఒత్తిడి చర్యలను పెంచుతాం





**తొవ్వ కిష్టరాయినిపల్లి, నవంబర్ 11 :**

జాగృతి జనంబాట కార్యక్రమంలో భాగంగా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలోని కిష్టరాయినిపల్లి రిజర్వాయర్‌ను సందర్శించిన జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రాజెక్టు ఆలస్యం పై ఆవేదన వ్యక్తం చేశారు. డిండి లిఫ్ట్ పూర్తి అయితే వేలాది మంది రైతులు, బాధితులు తక్షణ లాభంపొందగలరని , అందుకే ప్రాంతీయ ప్రజల పెద్ద మనసుతో ల్యాండ్ ఇచ్చిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. 2015లోనే ప్రాజెక్టు పూర్తయితేకూడా సమస్యలు ఉండేవి కాదుబీ కానీ పనులు ఏడాదులుగా ఆలస్యం అవుతున్నాయని, దాదాపు 11 ఏళ్లు ఆలస్యం కావడం వల్ల అప్పట్లో చిన్న వయసులో ఉన్న వ్యక్తులు ఇప్పుడు పెద్దవయస్కులు అయ్యారని, చాలా మందికి అప్పుడప్పుడు పరిహారం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదుంది అని ఆమె స్పష్టం చేశారు. అప్పటి ధరలు ప్రస్తుతం ఉన్న ధరలతో పోలిస్తే చాలా తేడా ఉందని, అందుకే సరైన పరిహారాలు ఇవ్వబడాల్సిన అవసరముంటుందన్నారు.అంతే కాకుండా నిర్వాసితులకి ఇల్లు లేదా ప్రత్యామ్నాయ కాలనీలు కట్టి అందించకపోవడం, ప్రజలను తాత్కాలికంగా నిలిపి ఉంచడానికి చట్టం ప్రకారం నెలల ఖర్చు ఇవ్వాల్సిన అంశం కూడా అమలు కాకుండా ఉన్నదని కవిత ఉల్లేఖించారు. ప్రాజెక్టు సిబ్బంది, కాంట్రాక్టర్‌తో మాట్లాడినప్పుడు కూడా గత నాలుగు నెలలుగా ప్రభుత్వం యథావిధిగా డబ్బులు విడుదల చేయలేదని తెలియాల్సిందన్నారు. అందువల్ల పనులు ఇంకా ఆలస్యం అవుతాయనే పరిస్థితి కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు.కవిత చెప్పినట్లుగా ప్రభుత్వాన్ని పదేపదే నిలబెట్టి ఈ నాలుగు ప్రధాన సమస్యలపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బాధితులకు తక్షణ పరిహారం, ఇళ్ల ఏర్పాట్లు, ప్రాజెక్టు పూర్తిస్థాయిలో పూర్తి చేయడంపై స్పష్టమైన తారీఖు కోరుతూ ఆమె హైదరాబాద్‌లో లేదా నల్గొండలో ఒక నిర్దిష్ట తేదీని నిర్ణయించి ప్రభుత్వాన్ని నిలబెడతామని హెచ్చరించారు.

# కార్మికుల అండగా సిఐటీయు,

## హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలు నిర్వహించాలి,

## కనీస వేతనాలు సాధనే లక్ష్యంగా సిఐటియు పనిచేయాలి,

## సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్,




తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 11,
కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సిఐటియు పోరాటాలు నిర్వహించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సిఐటియు జనరల్ బాడీ ముఖ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్మికులకు, కర్షకులకు, కూలీలకు అంగన్వాడీలకు ఆషాలకు, ఏఎన్ఎం లకు, హమాలీలకు, అండగా సిఐటియు ఉంటుందని ఆయన అన్నారు, వారి హక్కుల కోసం కనీస వేతనాల కోసం నిరంతరం సిఐటియు పనిచేస్తుందని అన్నారు, కార్మికుల ఐక్యత పోరాటం నినాదాలతో సిఐటియు 1970లో ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ఎన్నో పోరాటాలకు కార్మికులకు అండగా నిలుస్తూ వస్తుందని అన్నారు. కార్మికులు త్యాగాలు చేసి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12 గంటల విధానాన్ని తెచ్చి కార్మికులను బానిసలుగా మార్చేందుకు కుట్రలో భాగంగానే నూతన లేబర్ పాలసీ ప్రకటించిందని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా తెచ్చి కార్మిక హక్కులను హరించి వేస్తుందని విమర్శించారు. కార్మికులకు సమ్మె చేసే హక్కు లేకుండా చేయటం, కార్మికులను బానిసల్లాగా మార్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని తెలిపారు. రాబోయే కాలంలో లేబర్ కోడ్ లు రద్దుకై, కనీస వేతనాల సాధనకై కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

### సీఐటీయూ మండల కన్వీనర్ గా పోతుగంటి మల్లయ్య...



సిఐటియు జనరల్ బాడీ ముఖ్య సమావేశాలలో 17 మందితో నూతన సీఐటీయూ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా పోతుగంటి మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఇర్రి సుధాకర్, నరమాల లచ్చన్న, రమేష్, సొందు, బ్రహ్మయ్య, స్వామి, కాలేశ్వరి, నిర్మల, విజయ, విష్ణు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు మరువ లేనివి..

### -మైనారిటీ నాయకులు యాకుబ్ పాషా.



బయ్యారం,తోవ్వ,నవంబర్ 11.
మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని బయ్యారం మైనారిటీ నాయకులు షేక్. యాకుబ్ పాషా




మాట్లాడుతూ ఆయన విద్యావ్యవస్థకు చేసిన కృషిని గుర్తు చేసుకోవడానికి 2008 లో కేంద్ర విద్యా శాఖ ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా ప్రకటించిందని పాషా అన్నారు.స్వాతంత్ర భారతదేశం యొక్క తొలి విద్యాశాఖ మంత్రి అయినా అబుల్ కలాం ఆజాద్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లో ముఖ్య పాత్ర పోషించారని, రచయితగా అనేక పుస్తకాలు రాశారని విద్యాశాఖ విధానాన్ని మంచి రూపకల్పన కల్పించారని స్వాతంత్ర పోరాటంలో ముఖ్య పాత్ర వహించారని మహనీయుడు 1888 వ సంవత్సరం నవంబర్ 11వ తేదీన జన్మించి భారత దేశానికి అనేక సేవలు అందించారని ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ విద్యా దినోత్సవం ప్రతి ఒక్కరు జరుపుకోవాలని కోరారు.

## ఘనంగా యూనియన్ బ్యాంక్ 107 వ వార్షికోత్సవ సంబరాలు.



బయ్యారం,తోవ్వ,నవంబర్ 11.
యూనియన్ బ్యాంక్ 107వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బయ్యారం యూనియన్ బ్యాంకులో అధికారులు సిబ్బంది,వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు పబ్లిక్ సెక్టార్ లో ఉత్తమ బ్యాంకుగా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కలిసికట్టుగా ఒక మెరుగైన భవిష్యత్తుని రూపొందిద్దామని అన్నారు.1919 నుండి ప్రజల విశ్వాసం పొందుతూ, మీ కలలతో శక్తివంతమైన, బ్యాంకింగ్ భవిష్యత్తును అందించడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు.మేము ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి మాకు సహాయపడటంలో మీరు అందించిన మద్దతుకు,అచంచలమైన విశ్వాసం మాపై ఉంచిన మా అమూల్యమైన ఖాతాదారులకు, భాగస్వాములకు, వాటాదారులందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ సంతులాల్,క్యాషియర్ రాఘవరెడ్డి, ఇతర సిబ్బంది స్పెషల్ అసిస్టెంట్ శ్యామ్,సిఎస్ఏ కరుణాకర్,ఆఫీసర్ సలీమ్,ఆఫీస్ అసిస్టెంట్ సంధ్య,నరసింహారావు,గోల్డ్ అప్రైజర్ అశోక్,శ్రీ విద్య, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను, ఐకెపి సెంటర్లను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు.



ఖానాపూర్, నవంబర్ 12, తొవ్వ న్యూస్:
ఖానాపూర్,మండలంబుధరావు పేట, మంగళవారిపేట గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిఆదేశాలతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి సెంటర్ ను ప్రారంభించిన నర్సంపేట మార్కెట్ కమిటీచైర్మన్ పాలయి శ్రీనివాస్ వైస్ చైర్మన్ ఖానాపూర్ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు .ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్లు, మండల నాయకులుఅనుబంధ సంఘాల నాయకులు గ్రామపార్టీ అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలురైతులు తదితరులు పాల్గొన్నారు.

## అంకన్న గూడెం కి రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కనకయ్యకు వినతి పత్రం అందజేత.

### -జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్.



**బయ్యారం,తోవ్వ,నవంబర్ 11.**
గంధంపల్లి,కొత్తపేట ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుండి అంకన్న గూడెం రోడ్డు మంజూరు చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు పిఎస్ఎస్ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ వినతి పత్రం అందించారు.అంకన్న గూడెం రోడ్డులో సుమారుగా వంద మంది రైతులు ప్రతిరోజు ఈ ప్రాంతం నుంచి వ్యవసాయ పనులకు వెళుతూ ఉంటారు. రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు గురవుతున్నారు.అంతే కాకుండా ఈ రోడ్డు ద్వారా అంకన్న గూడెం ప్రజలకు రవాణా సౌకర్యం కలుగుతుందని దీనిని మంజూరు చేయాలని స్థానిక రైతులు, నాయకులు కోరారు.ఎమ్మెల్యే కనకయ్య స్పందిస్తూ సాధ్యమైనంత తొందరలో మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు, పి ఎస్ ఎస్ డైరెక్టర్ సీతారాం రెడ్డి,పుల్లూరి బాలరాజు,సతీష్, పెనుగొండ పుల్లయ్య,పాతూరు శీను,పెనుగొండ రమణయ్య,కొలిపాక రవి,బానోత్ రాజు,బోడ సాయి,విజయ్,జంపన్న తదితరులు పాల్గొన్నారు.

## పర్మ నాయక్ తండా గ్రామ లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక.

### అధ్యక్షులు లకావత్ రవి నాయక్.





ఖానాపురం నవంబర్ 11 తొవ్వ న్యూస్:
ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గ లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారంగా ఖానాపురం మండల లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,లంబాడి మండల సలహాదారులు నాయకులు జాటోత్ బాలు నాయక్,బాధవత్ బాలకిషన్,జాటోత్ సదర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పర్మ నాయక్ తండా గ్రామంలోని లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా లకావత్ రవి నాయక్,ఉప అధ్యక్షులు కొర్ర రాజు నాయక్, కో కన్వినర్ గుగులోతు రాజా ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుగులోతు వీరన్న నాయక్,ధరావత్ సాయి నాయక్, గుగులోతు రాజు నాయక్,బానోత్ బాలు నాయక్,ధరావత్ పవన్ నాయక్,కొర్ర శేఖర్ నాయక్, లావుడియా నరేష్ నాయక్,ధరావత్ దేవేందర్ నాయక్,ధరావత్ శంకర్ నాయక్,దేవి నాయక్,నాగేష్ నాయక్,దయాకర్ నాయక్,వంశీ నాయక్,ధరావత్ నరేష్ నాయక్,లావుడియా విక్రమ్ నాయక్,లింగ నాయక్,ఉదయ్ సింగ్ నాయక్,శ్రీనివాస్ నాయక్ తండా వాసులు పాల్గొన్నారు.

## గోల్య నాయక్ తండా గ్రామ లంబాడీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక.

### అధ్యక్షులుగా దారావత్ రమేష్ నాయక్.





ఖానాపురం నవంబర్ 11 తొవ్వ న్యూస్:
ఖానాపురం మండలంలోని నర్సంపేట నియోజకవర్గ లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారంగా ఖానాపురం మండల లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,లంబాడి మండల సలహాదారులు నాయకులు జాటోత్ బాలు నాయక్,బాధవత్ బాలకిషన్,జాటోత్ సదర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో గోల్య నాయక్ తండా గ్రామంలోని లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షులుగా దారావత్ రమేష్ నాయక్,ఉప అధ్యక్షులు భూక్యా రాజు నాయక్,కో కన్వినర్ భూక్యా సురేందర్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తండా గౌరవ అధ్యక్షులు దారావత్ వెంకన్న నాయక్,భూక్యా సురేందర్ నాయక్,ధరావత్ రాజేష్ నాయక్, ధరావత్ ప్రశాంత్ నాయక్,భానోత్ ప్రేమ్ చంద్ నాయక్,బానోత్ నాగ రాజు నాయక్,బానోత్ బద్రు నాయక్,వీరన్న నాయక్ రాజు నాయక్,ధరావత్ రవి నాయక్,జస్వంత్ నాయక్,ఆకాష్ నాయక్, శ్రీనాథ్ నాయక్,ధరావత్ నాగేష్ నాయక్ తండా వాసులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శ.



బయ్యారం,తోవ్వ,నవంబర్ 11.
బయ్యారం మండల కాంగ్రెస్ నాయకులు తిరుమల చంద్రారెడ్డి,దేవి రెడ్డి తండ్రి తిరుమల నారాయణ రెడ్డి గత కొద్దిరోజుల క్రితం గుండె పోటుతో కన్నుమూశారు.ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య,సొసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,మంగళవారం తిరుమల చంద్రరెడ్డి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి వారి తండ్రి నారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.పరామర్శించిన వారిలో తిరుమల ప్రభాకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్,రాంబాబు, వెంకటపతి,తొట్టి కృష్ణ,రసమల్ల నాగేశ్వరావు, పగడాల శ్రీనివాస్,ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు.

## బయ్యారంలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ..



బయ్యారం,తోవ్వ,నవంబర్ 11.
అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం బయ్యారం మండల కేంద్రం మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమం బయ్యారం మండల కేంద్రానికి చెందిన బిక్కి శ్రీనివాస్,రాగిణి దంపతుల ఇంట్లో పడి పూజ కార్యక్రమాన్ని గురు స్వామి హరి ప్రసాద్ నంబూద్రి ఘనంగా నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు వంద మంది అయ్యప్ప మాలదారులు పడి పూజలో కార్యక్రమంలో పాల్గొన్నారు.అయ్యప్ప నామస్మరణతో భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

# అక్షయ్ రవి రాథోడ్ పై ఎంఆర్పిఎస్ నాయకులు చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలి.

## -తుడుందెబ్బ అధ్యక్షులు కోర్సా నరేష్.

బయ్యారం,తోవ్వ,నవంబర్ 11.

బయ్యారం మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీసం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడూతూ గతంలో అక్షయ్ రవి రాథోడ్ పై ఎంఆర్పిఎస్ నాయకులు చేసిన ఆరోపణలను ఖండిస్తూ రాథోడ్ మాట్లాడిన తీరు అతనికి రాజ్యాంగం కల్పించిన ఫండమెంటల్ రైట్స్ లోనే ఉన్నాయని, ఎక్కడ ఒకరి ప్రాధమిక హక్కులను భంగం కలిగించే విధంగా వ్యవహరించలేదని అన్నారు. కుల సంఘాల నాయకులు వారి య్యొక్క కులాల అంతరాలను సంస్కృతి, సంప్రదాయ అలవాట్లను, వారి హక్కులను కాపాడుకొనుటకు న్యాయ పోరాటం చేయాలనీ అలాంటి ఉద్యమాలకు తుడుందెబ్బ తప్పకుండా సహకరిస్తుందనీ చెప్పారు. సంఘాల పరిధి మించి రాజకీయ నాయకులకు వత్తాసు పలికి సంఘాల పేరు చెప్పుకొని పరువు తీసుకోవద్దని, అలాగే మండలంలో గిరిజనులకు ఉండబడిన ప్రత్యేక హక్కులు ఉన్నపటికీ ఒక ప్రశ్నించే గొంతుక రాథోడ్ పై చేసిన ఆరోపణలను తక్షణమే వెనక్కి తీసుకోవాలనీ లేని పక్షంలో గిరిజనుల ఆగ్రహానికి గురికాక తప్పదని హేచ్చరించారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కోర్స నరేష్,బాలక్రిష్ణ,జంపయ్య,కిసిందర్, సురేష్, సుబ్బరావు తదిచరులు పాల్గోన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు.



బయ్యారం,తోవ్వ,నవంబర్ 11.

లయన్స్ క్లబ్ అఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో తొలి విద్యాశాఖ మంత్రి, విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను మంగళవారం బయ్యారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ వీరన్న, ఎంపిడిఓ దీపిక, ఎస్ఐ తిరుపతి,ఎంఈఓ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండలంలో ఉన్న నలభై మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో హనుమండ్ల వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి :నవంబర్ 11**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని మునిపంపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు , ఉదాధ్యాయులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాలంకరణ చేసారు. ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ భారతదేశంలో తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగ వ్యాప్తికి విశేష కృషి చేసిన మౌలానా ఆదర్శ జీవనం, జాతీయ విద్యా దినోత్సవ ఉద్దేశం, దాని ద్వారా విద్య యొక్క ప్రాముఖ్యతను, సమానావకాశాల విలువను, మానవతా దృక్పధాన్ని పెంపొందించడం తదితర అంశాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, వసంత, మనోహర్ మంజుల, రేవతి, మంజుల, పాల్వంచ హరికిషన్, శ్రీశైలం, సునిత , గణేశ్ విద్యార్థులు, పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కొత్తగూడెంలో ఏర్పాటు చేయాలని తహశీల్దార్ కి వినతి పత్రం.

బయ్యారం,ప్రభాత వార్త,నవంబర్ 11.



బయ్యారం మండలం కొత్తగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చెయ్యాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మండల తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతు రైతులు 18 వేల ఎకరాలలో మొక్కజొన్న పంట వేశారనీ,తీర పంట చేతికి వచ్చే సమయానికి తూపాన్లు,అకాల వర్షాల వలన పంటలకు నష్టం వాటిల్లింది. మొక్కజొన్నలు తడిసి రంగు మారడం వలన ప్రైవేటు వ్యాపారస్తులు మక్కలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయడం లేదు.కొనుగోలు కేంద్రాలు సుదూర ప్రాంతాలలో పెట్టడం వలన రైతులు మొక్కజొన్నలను కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు.ఇదే అదునగా భావించిన ప్రైవేట్ వ్యాపారస్తులు తమకు ఇష్టం వచ్చిన రేటుకు కొనుగోలు చేస్తున్నారు. కింటాకు రూ 1700 నుండి 18 వరకు మించడం లేదు. తేమశాతం పేరుతో బస్తాకు రెండు నుండి. మూడు కిలోల వరకు ఎక్కువ పెట్టుకుంటున్నారు.బయ్యారం మండలంలో మొక్కజొన్న సాగు అధికంగా జరుగుతుంది కానీ కొనుగోలు కేంద్రాలు పంటకు తగినట్టుగా ఏర్పాటు చేయలేదు.బయ్యారం ఒకటి. కంబాలపల్లి ఒకటి ఏర్పాటు చేశారు. కొత్తగూడెం గ్రామపంచాయతీ, రామ గుండాల గ్రామపంచాయతీలలో కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కింటాలు 2400 రూపాయల చొప్పున పంట మొత్తాన్ని కొనుగోలు చేసి మొక్కజొన్న రైతులను అన్ని విధాలఆదుకోవాలని.ప్రైవేట్ వ్యాపారస్తుల దోపిడీని అరికట్టాలని ప్రభుత్వాన్ని .అధికారులనుకోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు. అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు(మాజీ జెడ్పిటిసి) పూణెం భిక్షం. పూణెం వెంకటేశ్వర్లు. రైతులు ధారావత్ మోహన్. కోరం బాలకృష్ణ. తేజావత్ రామ్మూర్తి ఈసం రాజు. ఇరుప నవీన్. ధరావత్ మోహన్.ఊకే రామ్మూర్తి బొల్లి మనోజ్ కారం బాబు.ఊకే శరత్.తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 15న నల్లగొండలో జరుగు(ఏఐకేఎంఎస్)తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి.



బయ్యారం,తోవ్వ,నవంబర్ 11.

ఈ నెల 15న నల్లగొండ లో జరుగు ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కరపత్రాలు బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)న్యూ డెమొక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకుల ఎస్కే.మదార్ మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లాకు పోరాటాల ఖిల్లాగా పేరుగాంచింది ఆయన అన్నారు.అలాంటి పోరాటాల చరిత్ర కలిగిన నల్లగొండ జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జరుపుకోవడం అంటే ఉద్యమ వీరుల త్యాగాలను గుర్తు చేసుకొని ముందుకు వెళ్ళడమే అని ఆయన అన్నారు.భారత దేశంలో రైతు కూలీలు,కౌలు రైతులు దోపిడీ,పీడనల నుండి విముక్తి పొందడానికి సమరశీలమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.పాలకుల విధానాలు ఒకవైపు,ప్రకృతి వైపరిత్యాలు మరోవైపు రైతులను ఆర్థికంగా ఎంతో కుంగదీశాయని,వీటివలన రాష్ట్రంలో కోట్లాది రూపాయల పంట నష్టం కలిగిందని,ఇలాంటి పరిస్థితిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోక పోగా రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించే పరిస్థితి లేదని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరచి అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను అన్నివిధాలుగా ఆదుకోవాలని,పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ఈనెల 15న నల్లగొండలో జరుగు అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ లో రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు గుగులోత్ హన్మా,మహమూద్,హచ్చ,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతు





యాదాద్రి జిల్లా:రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 11:

రామన్నపేట – అమ్మనబోలు రోడ్డు గుంతల మయంగా మారింది. ఈ గుంతలతో ప్రయాణికులకే కాదు వాహనాలు సైతం తరచు మరమ్మత్తులకు గురవుతున్నాయి. రోడ్ల పరిస్థితి గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ఫలితం లేకపోవడంతో చేసేది లేక ఆటో డ్రైవర్లు రోడ్డు గుంతలను మట్టితో పూడ్చాలని నిర్ణయించుకున్నారు. మంగళవారం మండల కేంద్రం నుండి దుబ్బాక వరకు ఉన్న గుంతలు ఉన్న చోట మట్టిని వేసి పూడ్చారు. డ్రైవర్లు చేసిన పనిని పలువురు ప్రయాణికులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహ ఆటో యూనియన్ అధ్యక్షులు తుర్కపల్లి ఉపేందర్ సభ్యులు వెంకట్రావు, లగ్గాల శీను, నాంపల్లి బిక్షం, శ్రీపాల్ వర్మ, కప్పల రమేష్, నాంపల్లి రాజు, కూనూరు మల్లేష్, యాదాసు నరసింహ, బండమీద శీను, సుంకి నరేష్, మేకల అశోక్, మేకల నరసింహ, బి నరసింహ, సాయి, పిట్టల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా దాన్యం కొనుగోలును వేగవంతం చేసి పూర్తి చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య




యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి: నవంబర్ 11

రామన్నపేట మండల వ్యాప్తంగా దాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతుల సమస్యను పరిష్కరించి, మిల్లర్ల దోపిడీని అరికట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో బల్గురి అంజయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేశంలో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దాన్యం కొనుగోలు కేంద్రాల్లో గత నెల రోజులకు పైగా దాన్యం పోసి కొనుగోలు కాక వాతావరణం సహకరించక ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు అనేక మంది రైతుల దాన్యం కొట్టుకుపోగా, తడిసి మొలకట్టింది. అప్పులు చేసి ఆరుగాలం కష్టపడి పెట్టుబడి పెట్టి చేతికొచ్చిన పంట కొనకుండా ప్రభుత్వం కాలయాపన చేయడంతో రైతులకు తార్పిన్లు, కూలిల ఖర్చు మీద పడుతుంది. లారీలు, భార్దాని, హమాలీల కొరత లేకుండా వెనువెంటనే దాన్యం కొనుగోలు చేయాలి. రైస్ మిల్లులు కోర్రిలు పెడుతూ కోత విధించటంతో రైతులకు ఎం మిగలక ఇబ్బంది పడుతున్నారని అధికారులు, రైస్ మిల్లు యాజమాన్యాలతో కుమ్మక్కాయి రైతులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదను వెంటనే కొనుగోలును పూర్తి చేసి, రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహాచారి, బోయిని ఆనంద్, కందుల హనుమతు,జంపాల అండాలు, రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నేబోయిన విజయభాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ నాయకులు గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు, వేముల సైదులు, ఆవనగంటి నగేష్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, గుండాల ప్రసాద్,గంగాదేవి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జూబ్లీ దంగల్.... చిత్రమాలిక






